


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 96 | సోమవారం 06 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


అధికారులపై పేర్ని వ్యాఖ్యలు సరికాదు: ఏపీజేఏసీ

APJAC AMARAVATI

## కాంగ్రెస్ 3జీ వ్యూహం



### అస్సాంలో బీజేపీకి చెక్ పెట్టేందుకు ముగ్గురు గొగోయ్‌లు సిద్ధం

### జట్టు కట్టిన గౌరవ్, అఖిల్, లురింజ్యోతి

### ప్రాంతీయ శక్తులే కాంగ్రెస్ ఆయుధాలు

అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ వేడి పెరుగుతోంది. భారతీయ జనతా పార్టీకి ముగ్గురు గొగోయ్ (3జీ)లకు మధ్య పోటీగా ఇది మారింది. ఒకానొక సమయంలో ఈ ఎన్నికలు బీజేపీకి పూలబాటే అనుకున్నారు. సీఎం హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో వరుసగా మూడోసారి బీజేపీ పగ్గాలు చేపడుతుందని భావించారు. అయితే కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి కూడా గట్టి ఇవ్వడానికి సిద్ధమైంది. ప్రాంతీయ రాజకీయాలను ఆయుధంగా వాడుకునే వ్యూహాలు పన్నింది. ప్రాంతీయ శక్తులను, లెఫ్ట్ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి కమలం పార్టీకి గట్టి పోటీ ఇవ్వనుంది.

## కాచిగూడ ఎస్సీ హాస్టల్‌కు బాబు జగ్జీవన్‌రామ్ పేరు



### 30 కోట్లతో ఆ వసతి గృహాన్ని పునరుద్ధరిస్తాం: అడ్లూరి

### జయంతి సందర్భంగా మాజీ ఉప ప్రధానికి ఘన నివాళులు

## పీపుల్స్ మార్చ్.. ఓ మహాయజ్ఞం



రాష్ట్ర రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తన జీవితంలో మర్చిపోలేని ఒక మహాయజ్ఞమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆ పాదయాత్ర ప్రారంభమై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.



# మహానీయుడు జగ్జీవన్ రామ్

దేశంలో వ్యవసాయాన్ని ఆధునికీకరించటంతోపాటు ఆహార సంక్షోభ సమయంలో దేశాన్ని గట్టెక్కించిన మహానీయుడు మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని సీఎం చంద్రబాబు కొనియాడారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నేతలు ఉండవల్లి శ్రీదేవి, పిల్లి మాణిక్యాలరావు, బాలకోటయ్య తదితరులతో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సీఎం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోందని, ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమాన అవకాశాలు దక్కాలనే వర్గీకరణ చేశామని తెలిపారు.

## సన్‌రైజ్ హాస్పిటల్స్ ఎండీ కుమారుడి పెళ్లి రిసెప్షన్ కు లోకేశ్ హాజరు...



ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో జరిగిన ఓ వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. విజయవాడకు చెందిన సన్‌రైజ్ హాస్పిటల్స్ ఛైర్మన్, ఎండీ డాక్టర్ మాదాల నరేంద్ర కుమార్ తనయుడి వివాహ రిసెప్షన్‌లో ఆయన పాల్గొన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి లోకేశ్, నూతన వధూవరులు సాయి శిశిర్, వైష్ణవిలను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని లోకేశ్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు.



## మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది

సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## కేరళంలోనూ తెలంగాణ మోడల్



### బీజేపీకి ఇక్కడ స్థానం లేదు: మంత్రి పొంగులేటి

కేరళం రాష్ట్రంలో యూడీఎఫ్ అధికారంలోకి వస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల మోడల్‌ను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కేరళంలోని మావేలిక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో యూడీఎఫ్ అభ్యర్థి తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### సింగరేణి నియామకాల జోలికొస్తే

## తాట తీస్తాం

### బొగ్గుబాయి పేరిట ఉద్యమిస్తాం: కవిత



సింగరేణి సంస్థలో డిపెండెంట్ కార్మికుల నియామకాల జోలికి వస్తే ప్రభుత్వం తాట తీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై

## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి,



## డిప్యూటీ సీఎం పవన్ నివాళి



వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన ఈమేరకు పోస్టు చేశారు. భారత తొలి దళిత ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ ఘన నివాళి అర్పించారు.

**ఈస్టర్ శుభాకాంక్షలు** ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సహోదరులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు పునరుత్థానం మీ జీవితాలను నిరీక్షణతో, శాంతితో, నూతన బలంతో నింపి.. కరుణ, నీతివైపు నడిపించాలని ఆకాంక్షించారు.

# సీతక్క.. గొప్ప ఫైటర్!

### ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తారు.. ఖర్గే ప్రశంసలు

తెలంగాణ మంత్రి సీతక్క గొప్ప ఫైటర్ అని, ప్రజల కోసం అహర్నిశలూ శ్రమించే తత్వం ఆమెదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశంసించారు. పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపిస్తారని, అడవుల్లో తిరుగుతూ ప్రజల్ని ప్రత్యక్షంగా కలుసుకుని





## ఫొటో జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి కళ్లు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

# నంద్యాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు




## ఘనంగా నివాళులర్పించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి, ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 05 ( నంది పత్రిక )** భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఆదివారం నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, నంద్యాల ఏఎస్పీ మంద జావలి అల్ఫోన్స్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని . స్వాతంత్ర్య పోరాటంలోనూ, అనంతరం కేంద్ర మంత్రిగా ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు . బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షకుడిగా ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని నిర్వహించడం సంతోషకరమని, ఆయన చూపిన బాటలో సామాజిక సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిభా ఘనపరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు అలాగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రారంభమైన ఉరుస్ మహోత్సవం

# భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా గంధం కార్యక్రమం




**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 5 ( నంది పత్రిక )** నంద్యాలలోని సయ్యద్ షా మంజు పీర్ (ఆర్.ఏ) పాన్ బీడా సాహెబ్ దర్గా వద్ద ఉరుస్ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సయ్యద్ కరీముల్లా షజ్జాదే మరియు మోయిన్ సాహెబ్ గారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన గంధం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర నాయకుడు ఎన్.ఎం.డి ఫయాజ్ గారు, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని నంద్యాల ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు ఈ వేడుకలో 11వ వార్డు టీడీపీ ఇంచార్జ్ కట్టెల అఫ్జల్ భాష, టీడీపీ నాయకుడు సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరై ఉరుస్ మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవం ప్రాంతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం నింపింది.




# పిఆర్ పల్లిలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర



## ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట్ల రాఘవేంద్ర రెడ్డి

**నంది పత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండల పరిధిలోని పిఆర్ పల్లి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవం ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి కు గ్రామ ప్రజలు, యువత ఘన స్వాగతం పలికారు. మంగళవాయిద్యాలు, బాణాసంచా మధ్య ఆయనను ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లారు. గ్రామ పెద్దలు ఆయనను సంప్రదాయ పద్ధతుల్లో శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

"గ్రామ దేవతల జాతరలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, అవి గ్రామ ప్రజలందరినీ ఒకతాటిపైకి తెచ్చే ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. భక్తి భావంతో జరుపుకునే ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో సుఖసంతోషాలను నింపుతాయని ఆకాంక్షించారు."

**భక్తుల కోలాహలం**జాతర సందర్భంగా పిఆర్ పల్లి గ్రామం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు మొక్కులు తీర్చుకుంటూ, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రమేష్ రెడ్డి, అర్జున్ రెడ్డి, లక్ష్మీనారాయణ,సుదర్శన్, కొంగనపల్లి మధు, నాగేంద్ర, కుమ్మరి సుధాకర్,బట్ట సత్యం,ఆదిరెడ్డి సుంకన్న పాల్గొన్నారు.



# ఓ మనిషి బతుకును బలిచేయకు సంతృప్తియే జీవన సాఫల్యత



**నంది పత్రిక:**
జీవితం విలువైనది
క్షణికావేశానికి గురికావద్దు
బంగారం లాంటి బతుకును
బలి చేయద్దు పోరాటమే
జీవితానికి హద్దు కావాలి
గెలుపు ఓటములు
పొగడ్తలు తెగడ్తలు
ఆకాశంలో తెప్పల్లాంటివి
చీకటి వెలుగులు
ప్రకృతి సహజం
సమస్యలకు భయపడకు
ధైర్యంతో ఎదుర్కోవాలి
సహనాన్ని పెంచుకో
శోధించి సాధించాలి
నేటి కృషియే రేపటి
ఫలితం
సంకల్పమే నీ ఆయుధం
మనసు మాయలో
భంధీవి కాకు
ఒంటరి తనం వద్దు
కలిమిడియే ముద్దు
గతాన్ని తలవకు
వర్ధమానాన్ని మరువకు
పోలికత్వంలో కూరుకు
పోకు
అహం విరిసిన పంజాలో
చిక్కుకోకు
బతుకు కన్నీటి దారలలోనే
భలిచేయకు
ఆశయే నీఆభరణమైతే
ఆందోళన మాయమౌనులే
మనసు మబ్బుల్లో
ఒత్తిడి జల్లుల్లో
తడిసి ముద్దవుతే
పలకరింపు నీ ఆయుధమైతె
ఆత్మవిశ్వాసమేనీ భరోసా
భద్రత అవుతది
నిర్మలత్వం నీ ధరి చేరేను
ఆందోళన అంతరించేను
ఆనందం అవతరించేను
కుంగు బాటుతో
కుదేలు గాకు
ఉల్లాసం ఉత్సాహం
నీజీవన శైలి అవుతే
సంతోషం సంతృప్తి
నీ సంపద అవుతుంది
సానుకూలతను పెంచుకో
సంతోషాలను పంచుకో
వ్యక్తిత్వ వికాసం
పుస్తక పఠనం
సజ్జన సాంగత్యం
సమాజ సేవ
ఆధ్యాత్మిక చింతన
చెంతన చేరిపో
ఆత్మవిశ్వాసాన్ని పెంచుకో
మానసిక ఆరోగ్య సంరక్షణతో
ఆత్మహత్యలు అరికడుతాం
ఆత్మహత్యలు వద్దు
ఆరోగ్యకరమైన
జీవనమే ముద్దు
కుటుంబ వ్యవస్థ
పునరుద్ధరణ తో
ప్రేమ ఆత్మీయత
అనురాగం బంధాలు
అనుబంధాల పూతోటలో
మమత మానవీయతను
పరిమళింప చేద్దాం
మనో ధైర్యం అనే ఆయుధంతో
ఆత్మహత్యలను అరికడుదాం
మనం మనలాగా
జీవించడం నేర్చుకుందాం
ఇతరులతో పోల్చుకుని
బాధపడే సమయాన్ని
మన మీద పెట్టుబడి
పెడితే జీవితంలో
ఏదో ఒకటి సాదిస్తాం
అసంతృప్తితో గాకుండా
ఆనందంగా బతకగలం
మనల్ని మనమే
ప్రేమించుకోవాలి
మనకు మనమే
ఒక బ్రాండుగా ఎదగాలి
సంతృప్తియే
జీవన సాఫల్యత అని
గుర్తెరిగి జీవిద్దాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ ఎస్ ఎస్ ఎస్ అధికారి
కరీంనగర్

# నగరపాలక సంస్థలో ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 5నంది పత్రిక** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి అదనపు కమిషనర్ శారదా దేవి, అధికారులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న గొప్ప యోధుడు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు ఆయన ఎనలేని సేవలు అందించారని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించి, సామాజిక న్యాయ సాధనకై ఆయన చేసిన పోరాటం ప్రస్తుత తరాలకు ఆదర్శమని తెలిపారు. సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని అందరూ ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, డిసిపీ ఖాన్, మేనేజర్ ఏసీపీ పార్వతి ప్రియ, హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, పాల్గొన్నారు.



# సమతావాదికి మమతల నీ రాజనాలు



## డా. జగ్జీవన్ రామ్ 119వ జయంతి సభలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జున

**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 5 :నంది పత్రిక** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ అని.. ఆయనకు దేశం యావత్తు మమతల నీరాజనాలు అర్పిస్తోందని.. జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జున కొనియాడారు.

ఆదివారం కాలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. సమతావాది, మానవతావాది, సుపరిపాలనాధ్యక్షులు డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జున తోపాటు.. మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేష్, జిల్లా కో.ఆపరేటీవ్ అధికారి వెంకట సుబ్బయ్య, జెడ్పి డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, ఎస్సి కార్పోరేషన్ ఈడి రాజ్యలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ... ఈ రోజు మనం స్వేచ్ఛా వాతావరణంలో నిర్భయంగా ఇలా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం అంటే.. ఆదర్శనీయులు.. డా. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల కృషి ఫలితమే అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఆ నాడు.. ఆయన కష్టపడి చదవడం వల్లనే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ స్ఫూర్తితో.. జిల్లాలో సుస్థిర అభివృద్ధి కోసం.. అధికారులు పాటుపడాలని సూచించారు.

అలాగే ప్రతీ విద్యార్థి, ప్రతి ఉద్యోగీ.. నిత్య విద్యార్థి అన్న విషయాన్ని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. పనిలో నిబత్తత, కష్టపడి పనిచేసే నైజాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యతోనే విలువలతో కూడిన జీవితం లభిస్తుందని, ఉన్నత పదవులు వరిస్తాయని విద్యార్థులకు డిఆర్వో హితబోధ చేశారు. మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేష్ మాట్లాడుతూ.. యావత్ భారతావనికే ఆదర్శప్రాయుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ప్రతి ఒక్కరూ.. అణగారిన అన్న ఆలోచనను.. పక్కన పెట్టి.. గొప్ప ఆలోచనతో కష్టపడి ముందుకెళితేనే.. ఉన్నత స్థానంలోకి అడుగిడతాం.. అన్న నిజాన్ని గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే.. ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ... సమాజంలో పేరుకుపోయిన వివక్షను ఎదుర్కొంటూ.. అనేక ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి ఉజ్వల తారగా ఎదిగిన మహనీయులు డా. జగ్జీవన్ రాం అన్నారు. అభివృద్ధికి వేసే మార్గంలో ఎదురైన ఎన్నో అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నిజమైన దేశ నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అణగారిన సమాజంలో అందరూ సమానం, అందరికీ సమాన అవకాశాలు కల్పన కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో కారాగార శిక్షను అనుభవించిన నాయకుడు జగ్జీవన్ రామ్ అన్నారు. పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయం అని.. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.అంతకు మునుపు మహావీర్ సర్కిల్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జున పూల మాల వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలతో కూడిన ఫోటో గ్యాలరీని డిఆర్వో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పలువురు దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గన వారి వివాహా రిసెప్షన్ కు హాజరైన మాజీ మంత్రి బుగ్గన



**బేతంచెర్ల ఏప్రిల్ 5 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి తమ్ముడు వైసిపి నాయకులు బుగ్గన బలరామిరెడ్డి కుమారుడు శివ లోహిత్ రెడ్డిమరియు బేతంచెర్ల నగరపంచాయితీ 2 వ వార్డు కౌన్సిలర్ చింత నాగిరెడ్డి కుమార్తె దర్శన. వీరి వివాహ రిసెప్షన్ బేతంచెర్ల పట్టణంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఈ వివాహా రిసెప్షన్ కు ఎపి. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరై నూతన దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గన తో పాటు డోన్ బేతంచెర్ల ఎంపీపీలు, చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బంధు మిత్రులు, సానుభూతి పరులు హాజరై నూతన దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 5నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 6వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

## కర్నూలు జిల్లాలో రైల్వే సమస్యలపై రెండవ దశ పోరాటానికి .సిపిఎం సిద్ధం.




**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు జిల్లాలో రైల్వే సమస్యల పరిష్కరించాలని, కర్నూల్ నగర ప్రజలకు రైల్వే సౌకర్యాలు మెరుగుపరచాలని, కర్నూల్ మండల కేంద్రంలో నిర్మితమవుతున్న రైల్వే వ్యాగన్ వర్క్షాపు త్వరగా పూర్తి చేయాలని, కర్నూల్ నుండి విజయవాడకు ఇంటర్సిటీ రైలు నడపాలని, మచిలీపట్నం రైలును పునరుద్ధరించాలని, కాచిగూడ నుండి గుంటూరుకు వెళ్లే రైలును విజయవాడ వరకు పొడిగించాలని, కర్నూల్ నుండి ఇటు బాంబేకు అటు సూరత్ కు విశాఖపట్నంనికి రైల్వే సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ 2025 డిసెంబర్ నుండి జనవరి ఆఖరి వరకు మొదటి దశ పోరాటం చేసిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ తెలిపారు. ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్లో సిపిఎం నగర కార్యదర్శి రాముడు ఎం రాజశేఖర్ లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ కర్నూల్ నుండి ఢిల్లీ దాకా వివిధ దశలో పోరాటం చేయడం ఫలితంగా దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ నుండి సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి రాతపూర్వకంగా లెటర్ వచ్చిందని ఆ ఉత్తరంలో సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసిన వాటిలో రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 2027 మార్చి నాటికి పూర్తి చేస్తామని రాతపూర్వకంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు హామీ ఇచ్చారని ఆ లెటర్ని మీడియాకు చూపిస్తూ ఆయన తెలిపారు. రైల్వే అధికారులు రాతపూర్వకంగా ఇచ్చిన హామీ ప్రకారం 2027 మార్చి నాటికి రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. రాతపూర్వకంగా హామీ ఇచ్చినందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుందని ఆయన తెలిపాడు. అయితే రైల్వే వేగన్ వర్క్ షాప్ సిపిఎం పార్టీ పెట్టిన డిమాండ్లలో ఒకటిని ఇంకా చాలా డిమాండ్లు పెండింగ్లో ఉన్నాయని రైల్వే సౌకర్యాలు మెరుగుపరిచే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపాడు. ఏప్రిల్ లో రెండవ దశ పోరాటాన్ని ప్రారంభిస్తామని అందులో భాగంగా ఏప్రిల్ ఆరో తేదీ నుండి పదవ తేదీ వరకు వేలాదిమంది ప్రజలు ఉత్తరాల ద్వారా దక్షిణ మధ్య రైల్వే అధికారులకు రైల్వే బోర్డు చైర్మన్ కు, రైల్వే మంత్రికి పోస్ట్ కార్డు ద్వారా ఒత్తిడి తీసుకురావడానికి అలాంటి ఉద్యమాన్ని చేపడుతున్నామని దీనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అలాగే 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఈ మెయిల్ ద్వారా ఏవైతే డిమాండ్లు ఉన్నాయో ఆ డిమాండ్లతో కూడిన లెటర్ ను రైల్వే మంత్రికి, రైల్వే బోర్డ్ చైర్మన్ కు, దక్షిణ మధ్య రైల్వే అధికారులకు కర్నూలు నగరంలోని వివిధ అసోసియే షన్లు, వర్తకపాణిజ్య వ్యాపారస్తులు అలాగే ప్రజల ద్వారా మేయిల్ పంపిస్తామని, ఆయన తెలిపాడు. అలాగే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రికి వినతి పత్రాలు ఇస్తామని ఆ తర్వాత కూడా ప్రజాప్రతినిధులు కదలక పోతే వారి ఇండ్ల ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపాడు. సిపిఎం పార్టీ కర్నూల్ నగర ప్రజల సౌకర్యార్థం చేపట్టే ఈ కార్యక్రమానికి వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలు మద్దతు ప్రజలు ఉద్యోగస్తులు తోడ్పాటు అందించాలని తమకున్న మెయిల్ ద్వారా ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని ఆయన తెలిపాడు. అప్పటికి రైల్వే అధికారులు స్పందించకుండా సమస్యలు అలాగే పెండింగ్లో ఉంటే రైల్వే స్టేషన్ ముట్టడి చేస్తామని రైల్వే రాకపోకలు ఆపుతామని ఆయన హెచ్చరించాడు.

## బేతంచెర్ల లో బాబు జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలు.



**బేతంచెర్ల ఏప్రిల్ 5 ( నంది పత్రిక ).** బాబుజగ్జీవన్ రామ్ 1908 వ సంవత్సరంలో బీహార్ నందు జన్మించాడు.బేతంచెర్ల మండల దళిత సంఘాల నాయకులు మేకల నాగరాజు, పిడతల రూబెన్, తాలూకా రాజయ్య,గొర్లగుట్ట రామ సుబ్బయ్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్ జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. జగ్జీవన్ రామ్ చిన్నప్పటి నుంచే అసమానతలకు, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్రం తరువాత కేంద్రమంత్రిగా 30 సంవత్సరాలు దేశానికి సేవలు అందించారు. జగ్జీవన్ రామ్ వ్యవసాయం, రక్షణ, కార్మిక శాఖలలో మంత్రిగా, దేశానికి ఉప ప్రధానిగా ఆయన దేశానికి సేవలందించారు. 1971 వ సంవత్సరంలో రక్షణ మంత్రిగా భారత దేశ విజయం లో, కీలక పాత్ర పోషించారు.వీరు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దళిత నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కానాల అంజి, వడ్డె వెంకటేశ్వర్లు, రామవరం శివ, అధిక సంఖ్యలో దళిత సోదరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ మరియు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ

**కర్నూలు నంది పత్రిక.....** రాగ మయూరి రిసార్ట్స్ నందు నందికొట్కూరు ఇంచార్జి సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కుమారుడు యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి మరియు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, మహాలక్ష్మి దంపతుల కుమార్తె సనాతని ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ మరియు నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి , 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది...



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**కర్నూలు నంది పత్రిక.....** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత దేశ ఉపప్రధాని,"బాబు జగ్జీవన్ రామ్" జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని =ూ రోడ్డు సర్కిలో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో 26వ వార్డు మాజీ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జ఼ం మద్దయ్య ,పర్ల సుంకన్న ,సాయి కృష్ణ,మల్లికార్జున, అశోక్ రెడ్డి,రాజు, శేఖర్, జయన్న తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

**కర్నూలు నంది పత్రిక....** అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేనేజర్ యన్.చిన్నరాముడు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానిగా సేవలందించిన డా.బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాసన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది, పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలి

**-పాదయాత్రలను జయప్రదం చేయండి**

**-గోడపత్రిక ఆవిష్కరణ**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05. (నంది పత్రిక ):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా యథాతథంగా కొనసాగించాలని. జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని.డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ నాయకత్వంలో ఏప్రిల్ 10 ,11, 12 తేదీలలో అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరుగు పాదయాత్రలను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆదివారం నంద్యాలలో విడుదల చేశారు. పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తదితర నాయకులు ఈ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఉపాధి హామీ పథకానికి ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదల బతుకుదెరువును కాపాడటం కోసం ప్రజలను చైతన్యపరచడానికే ఈ నెల 10 నుండి 12 వరకు అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రను బాధిత ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష్ణ.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, సోమన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి నారాయణ జి హరినాథ్.పి. రాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, రజిత వివిధ మండలాల సిపిఐ కార్యదర్శులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సుంకులమ్మ దేవాలయం హుండీ లెక్కింపు.

**ఈ సంవత్సరం నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం:**

**ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

**హుండీ ఆదాయం రెండు లక్షల ముప్పై ఆరు వేల అరవై రూపాయలు**



నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 5 ( నంది పత్రిక ) నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకులా పరమేశ్వరీ దేవస్థానం హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించారు. దేవాలయం కమిటీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ హుండీ తెరిచి లెక్కింపు ప్రారంభించారు. హుండీ లెక్కింపు ముగిసిన తర్వాత చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి చిమ్మా నాగన్న మాట్లాడుతూ హుండీ ఆదాయం రెండు లక్షల ముప్పై ఆరు వేల అరవై రూపాయలు వచ్చిందని, దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఉగాది,కార్తీక మాసం,శివరాత్రి ప్రత్యేక పూజలు,శ్రీరామనవమి రోజు సీతారామ కళ్యాణం మరియు గ్రామోత్సవం నిర్వహించామన్నారు. భవిష్యత్తులో నంద్యాల పట్టణంలోని సుంకులమ్మ భక్తుల సహాయ సహకారాలతో నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యదర్శి చిమ్మా నాగన్న,ఉపాధ్యక్షులు గోపిశెట్టి వెంకట ప్రసాద్,యంచర్ల నరసింహారావు,సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి, కోశాధికారి బైగ్గారి చిన్న ప్రసాద్, కార్యవర్గ సభ్యులు బైగ్గారి నాగ మనోజ్, బైగ్గారి సురేష్,ఓజా ప్రసాద్,ఓజా హరి,ఎం.ప్రతాప్ పాల్గొన్నారు.



# వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# అమరావతి చట్టబద్ధతపై వేడుకలు





**మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు**

**అమరావతి ప్రపంచ స్థాయి ప్రజా రాజధానిగా చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది : మంత్రి ఫరూక్**

**అమరావతి రాజధాని చట్ట బద్ధత పై హర్షం వ్యక్తం చేసిన చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం**

**వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి, వారి జీవనోపాధి సంరక్షణకు సహకరిస్తాం: మంత్రి ఫరూక్**

నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 5 ( నంది పత్రిక ) ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మంత్రి ఫరూక్ కేక్ కట్ చేశారు. విధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరఫున మంత్రి ఫరూక్ ను సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు మహబూబ్ బాషా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధానిగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తెలుగు ప్రజలు గర్వించే స్థాయిలో కూటమి ప్రభుత్వం నిర్మిస్తుందని, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వేగవంతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నారని అన్నారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అమరావతి రాజధానికి మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేస్తున్నదని తెలిపారు. జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా, కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్ తదితరులు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా చట్టబద్ధత కోసం సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి ,వారి జీవనోపాధి సంరక్షణకు సహకరిస్తాం: మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున "కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి సంరక్షణ చట్టం 2014" అనుగుణంగా వీధి వ్యాపారుల సంక్షేమానికి సహకరించాలని మంత్రి ఫరూక్ కు వినతిపత్రం సమర్పించారు. మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే కేంద్ర చట్టం అనుగుణంగా టౌన్ వెండింగ్ కమిటీని ఏర్పాటు చేసి వీధి వ్యాపారస్తుల జీవనోపాధి సంరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు మద్దినేని వెంకటరమణ, అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్, కోశాధికారి అలీమ్, సంయుక్త కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చుక లోకేష్, అధిక సంఖ్యలో వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు: నివాళులర్పించిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి



నందిపత్రిక -డోన్ డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ'గా ప్రసిద్ధి చెందిన స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోట్ల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. భారత రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వివిధ శాఖల మంత్రిగా పనిచేసి, దేశ గమనాన్ని మార్చిన గొప్ప దార్శనికుడని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారుబాబుజీ సేవలను స్మరిస్తూ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం. కోట్ల రాఘవేంద్ర రెడ్డి స్వయంగా పాల్గొని నివాళులర్పించడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో బత్తుల రమేష్ రెడ్డి,అర్జున్ రెడ్డి,సీమ సుధాకర్ రెడ్డి,కుమ్మరి సుధాకర్,రాఘవేంద్ర గౌడ్,ఆర్ఈ నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.



# సంయుక్త రాష్ట్రాల ఈత పోటీలలో వడ్డు మధుకు తృతీయ స్థానం



బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 5: ఈత పోటీలలో వడ్డు మధుసూదన్ రెడ్డికి తృతీయ స్థానం లభించింది. ఉభయ సంయుక్త రాష్ట్రాలు కలిసి జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆదివారం ఈత పోటీలను నిర్వహించింది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి 50 పదుల వయసులోనూ ఈతపై ఉత్సాహం కొద్ది తొలిసారిగా ఈ పోటీలలో పాల్గొన్నారు. మొత్తం నాలుగు రకాల స్విమ్మింగ్ ఈవెంట్లు జరిగాయి. అందులో 50 మీటర్ల ఈత పోటీలలో ఒక నిమిషం 11 సెకండ్లలో వడ్డు మధుకు తృతీయ స్థానం వచ్చింది. 25 మీటర్ల బెస్ట్ స్టాక్ లో కూడా తృతీయ స్థానం వచ్చింది. నాలుగు రకాల ఈవెంట్లలో 50 మీటర్ల ఈత పోటీలలో మధు తృతీయ స్థానాన్ని సంపాదించారు. ఏపీ అండ్ టి జి,డి ఎస్ఏ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఈవెంట్లను నిర్వహించింది. తృతీయ స్థానం సంపాదించిన వడ్డు మధు సర్టిఫికెట్లను మెడల్ ను అందుకున్నారు.

**ఈత కొట్టడం వల్ల లాభాలెన్నో!** ఈత కొట్టడం వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఇది కీళ్లపై ఒత్తిడి లేకుండా చేసే ఉత్తమ కార్డియో వ్యాయామం. ఈత వల్ల గుండె ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. కండరాల బలాన్ని పెంచుతుంది. ఒత్తిడి తగ్గించి మానసిక ప్రశాంతతను ఇస్తుంది. ఈత కొట్టే సమయంలో శరీరంలో దాదాపు అన్ని కండరాలు పనిచేస్తాయి. శరీరాన్ని దృఢత్వం గా ఉంచడంలో సహాయపడుతుంది. హృదయ నాళ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. శ్వాస సామర్థ్యాన్ని పెంచుతుంది. శరీరాన్ని నీటిలో తేలికగా ఉంచటం వల్ల కీళ్ళపై ఒత్తిడి పడకుండా ఉంటుంది. కీళ్ల నొప్పులు ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈత మంచి వ్యాయామం. నిరంతరం ఈత కొట్టడం వల్ల క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. మధుమేహం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈత ఎంతో సహాయపడుతుంది. ప్రతిరోజు కొంత సమయం ఈత కొట్టడం వల్ల చురుకుగా ఆరోగ్యంగా ఉంటామని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



# అధిక ఫీజులకు వ్యతిరేకంగా ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తాం

**ఏఐఎస్ఎఫ్**




కర్నూలు నంది పత్రిక... ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు జీవో కాపీని అధికారికంగా విడుదల చేస్తూ వంటి పూట తరగతులు నిర్వహించమంటే.... కార్పొరేట్ కళాశాలలు మాత్రం... మా ఇష్టారాజ్యం అన్నట్టు ఉంది. జిల్లా =×ూ గారు వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలనిపర్మిషన్లు లేకుండా పాఠశాలలు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ఎటువంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు నిర్వహించుకుంటున్న ఇంటర్మీడియట్ కళాశాలలు చూసి చూడనట్లు ఉన్న ఇంటర్మీడియట్ అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మరయంత్రాలుగా తయారు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి .అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎ ఐ ఎస్ ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలోన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న నగర కార్యదర్శి సి.అశోక్ నగర నాయకులు అరవింద్ నాని యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండ శ్రీనివాస్-కావ్యారెడ్డి నిశ్చితార్థం...

టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఓ ఇంటివాడు కాబోతున్నాడు. తన ప్రేయసి కావ్యారెడ్డితో ఆయన నిశ్చితార్థం ఏప్రిల్ 5న హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది. కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో శ్రీనివాస్, కావ్య ఉంగరాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హైదరాబాద్ శివార్లలోని ఒక ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో ఈ నిశ్చితార్థ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్, తల్లి పద్మ, సోదరుడు గణేశ్ బాబు పాల్గొన్నారు. గత మార్చి నెలలోనే వీరి రోకా వేడుక జరగ్గా, అది కేవలం కుటుంబ ప్రకటన మాత్రమేనని, అసలైన వేడుకలు ముందున్నాయని అప్పట్లో శ్రీనివాస్ స్పష్టం చేశారు. చెప్పినట్టుగానే ఇప్పుడు అధికారికంగా నిశ్చితార్థం చేసుకున్నారు.

# శిల్పా కుటుంబం పేద ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలపై విమర్శలు చేస్తే సహించేది లేదు వైసీపీ

## నెలకు80రూపాయిల కే రెండు ఎకరాల స్థలం టిడిపి కార్యాలయానికి కేటాయింపుపై నంద్యాలలో భారీ విమర్శలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం..

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 5 ( నంది పత్రిక )** నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డులో టీడీపీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించడంపై రాజకీయ దుమారం రేగుతోంది. రైతుల కోసం కేటాయించిన భూమిని నామమాత్రపు ధరకే లీజుకు తీసుకోవడంపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ, అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. నంద్యాల వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ విభాగం నాయకుడు రత్నబాబు చౌదరి, వైసీపీ నేతలు జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, , నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివయ్య,జిల్లా కార్యదర్శి దేవనగర్ బాష,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు టీడీపీ తీరుపై నిప్పులు చెరిగారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, శిల్పా సేవా కార్యక్రమాలను విమర్శిస్తే, కించపరిస్తే సహించేది లేదని, మార్కెట్ యార్డు చైర్మన్ కు శిల్పా కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు. శిల్పా సహకార్ ద్వారా నిత్యావసరాలపై 10% డిస్కౌంట్ ఇస్తుంటే, దానిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని..



అంతకంటే ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చే దమ్ము టీడీపీ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. నూనెపల్లె మార్కెట్ యార్డులో 2 ఎకరాల స్థలాన్ని, కేవలం ఏడాదికి 2 వేల రూపాయలకే 33 ఏళ్ల పాటు టీడీపీ కార్యాలయానికి లీజుకు ఇవ్వడం రైతులను వంచించడమేనని, ఇది భూదోపిడని వైసీపీ నేతలు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రైతు భరోసా, పంట గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. నందమూరి నగర్ బ్రిడ్జి, ఉర్దూ కాలేజీ పనులను పూర్తి చేయలేకపోయారని, బొగ్గులైన్ వాసులకు గత ఎన్నికల్లో ఫేక్ పట్టాలిచ్చి మోసం చేశారని విమర్శించారు. "రైతుల భూములను పార్టీ ఆఫీసుల కోసం కేటాయించుకోవడం దారుణమని. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి చేసిన అభివృద్ధిపై మేము ఎక్కడైనా చర్చకు సిద్ధంఅని సవాల్ విసిరారు. శిల్పా మహిళా బ్యాంకు ద్వారా వేల మందికి లబ్ధి చేకూరుతుంటే, ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని. దమ్ముంటే వచ్చే రుణాల పంపిణీకి మీరే ముఖ్య అతిథులుగా వచ్చి వాస్తవాలు తెలుసుకోండన్నారు."కేవలం దోచుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకులు పనిచేస్తున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వైసీపీ నేతలు హెచ్చరించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 06 తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి డి ఆర్ ఓ మల్లికార్జున**

**వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ ,ఏప్రిల్ 5నంది పత్రిక** ఈ నెల 06 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ మల్లికార్జున ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయఎ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు ఈ నెల 06 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారులి

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు



**కొత్తపల్లి - నంది పత్రిక:** మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. వేకుజామున్నే కొత్తపల్లి సీఎస్ఐ సంఘ ప్రొస్ట్రేట్ చైర్మన్ భరత్ వాకర్ బాబు, ఆర్సీఎం సంఘ పాధర్ బెర్నాడ్, దుద్యాల సీఎస్ఐ సంఘ పాస్ట్రేట్ చైర్మన్ రవికుమార్లు ప్రార్ధన మందిరాలో యేసు క్రీస్తు పునరుత్తానం గురించి బోధనలు చేశారు. అదేవిధంగా ఉదయం సమయంలో క్రైస్తవ యువతి, యువకులు, పిల్లలు, పెద్దలు, మహిళలు ఎంతో ఉత్సాహంగా రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొంటూ సంబరాలు చేసుకున్నారు.

# అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి చేశారు... ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక....** అణగారిన వర్గాల కోసం దేశ మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి చేశారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...బాబు జగ్జీవన్‌రామ్ 119 వ జన్మదినం సందర్భంగా నగరంలోని ఆర్.ఎస్ రోడ్డు సర్కిల్ లో గల ఆయన విగ్రహనికి ఎంపీ పూల మాలలు వేసి నివాళి అర్పించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు...దేశ నిర్మాణంలో, వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్న ఎంపీ , బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు...ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు...

# అమెరికాపై జెలెన్‌స్కీ అసంతృప్తి... ఎందుకంటే...!

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య రాజుకున్న ఉద్రిక్తతలు సుదీర్ఘకాలం కొనసాగితే, తమ దేశానికి అమెరికా, ఇతర పశ్చిమ దేశాల నుంచి అందే సైనిక సహాయం గణనీయంగా తగ్గిపోతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొత్త సంక్షోభం వల్ల పశ్చిమ దేశాల ప్రాధాన్యతలు మారిపోయాయని, ఇది రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన అన్నారు. ఓ ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ, "అమెరికా మాకు ఇవ్వాల్సిన క్షిపణులు, ఆయుధాలు ఇప్పుడు ఇజ్రాయెల్ వైపు మళ్లుతున్నాయి" అని వాపోయారు. గతంలో రష్యా బాలిస్టిక్ క్షిపణులను ఎదుర్కోవడానికి అమెరికా సరఫరా చేసిన పేట్రియాట్ వంటి రక్షణ వ్యవస్థలు ఉపయోగపడ్డాయని, కానీ ఇప్పుడు ఆ సరఫరా తగ్గిపోవడంతో యుద్ధంలో ఉక్రెయిన్ తీవ్రంగా నష్టపోతోందని వివరించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ ను ఆదర్శం గా తీసుకోవాలి



**జూపాడుబంగ్లా :ఏప్రిల్ :5: (నంది పత్రిక)** గొప్ప సామాజిక సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడైన డాక్టర్ బాబు జగ్జీవను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ ఎన్. నాగన్న తెలిపారు. తన జీవితకాలం సమాజ సేవలోనే నిలిచారన్నారు. ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ 119 జయంతి నీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న మాట్లాడుతూ సమతవాది, మానవతావాది, సుపరిపాలనాధ్యక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ దేశానికి మహోన్నతమైన సేవ చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ గురించి చేయాలన్నారు. 1908 ఏప్రిల్ 5వ తేదీన జన్మించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుంచి ధర్మ ప్రవర్తన గురువుల ఎడల భక్తి భావం కలిగి ఉండేవారన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అందే విధముగా జీవితాంతం కృషిచేసిన మహోన్నత వ్యక్తిని వ్యక్తి అన్నారు. రాజకీయ రంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థశీగా పనిచేశారన్నారు. ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలకృష్ణ, సచివాలయం వీఆర్వో సుధాకర్, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా

**వెలుగోడు ఏప్రిల్ 05 నందిపత్రిక:**వెలుగోడు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ'గా ప్రసిద్ధి చెందిన స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పంచాయతీ సెక్రెటరీ సుంకన్న, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ , సొసైటీ చైర్మన్ మండ్ల శంకర్ రెడ్డి,బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. భారత రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వివిధ శాఖల మంత్రిగా పనిచేసి, దేశ గమనాన్ని మార్చిన గొప్ప దార్శనికుడని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నడిపి సామన్న, ఖాదరవల్లి, జేబీవుల,పాల్గొన్నారు.



# కడమల కాల్వ గ్రామస్తులకు విరాళం



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 05 . (నంది పత్రిక ):**బండి ఆత్మకూరు మండలం నందుగల కడమల కాల్వ గ్రామస్తులకు ఈస్టర్ పండగ సందర్భంగా 5000/-విరాళం అలాగే పెద్ద దేవళాపురం ఏకశిల అభయాంజనేయ స్వామి దేవాలయం నందు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ ఇంఛార్జి తాటికొండ బుగ్గరాముడు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఈస్టర్ పండగ సందర్భంగా కడమల కాల్వ గ్రామస్తులకు అలాగే పెద్ద దేవాళాపురం ఏకశిల అభయాంజనేయ స్వామి దేవాలయం నందు అన్నదానానికి విరాళం అందజేయడం ఎంతో సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కడమల కాల్వ గ్రామస్తులు,అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు ఎద్దుల సుబ్బరాయుడు,పబ్బతి రాజేష్,పబ్బతి మోహన్,కొప్పుల భాస్కర్,పబ్బతి రంగస్వామి, వెంకటయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**ఆత్మకూరు టౌన్** యేసుక్రీస్తు పునరుద్ధరణ పొందిన ఈ శుభా ఆదివారం నాడు భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు సందర్భంగా పట్టణంలో ఇందిరానగర్, ఎస్ పి జి పాలెం, మండలంలోని గ్రామాలలో పలు ప్రాంతాల్లో యువకులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు రంగులు చలుకుంటూ ఆనందంతో డప్పులు కొడుతూ డాన్స్ చేస్తూ ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే.నాగన్న, బి .చంద్ర, సి.ప్రసాద్, బండారి రాజశేఖర్, బండారి సుంకన్న, వి ప్రకాశ్, వై.సురేంద్ర, యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో ఉపాద్యాయ ఆర్థిక మరియు విద్యా రంగ సమస్యల పరిష్కరించాలని డీఈఓ కు వినతి పత్రం



**కర్నూలు నంది పత్రిక** రాష్ట్రం లో ఉపాధ్యాయ ఆర్థిక మరియు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు నేటి ఉదయం పదవ తరగతి మూల్యాంకనం కేంద్రం లో కర్నూలు జిల్లా విద్యాధికారి కి ఫ్యాప్టో మలి దశ ఉద్యమం గురించిన నోటీస్ ను కర్నూలు జిల్లా ఫ్యాప్టో నాయకులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఫ్యాప్టో బృందానికి నాయకత్వం వహించిన రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ ప్రకాష్ రావు రాష్ట్ర నాయకత్వం ఏ కారణాల వలన ఈ ఉద్యమ కార్యాచరణ చేపట్టింది అనే విషయం ను విద్యాధికారి కి వివరించారు. ఫ్యాప్టో ఉద్యమం నకు సహకారము అందించవలసిందిగా కోరటం జరిగింది. రేపటి నుండి ప్రారంభం అయ్యే మూల్యాంకనం విధుల్లో ఉపాధ్యాయ ఆర్థిక మరియు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు కావడం జరుగుతుందని, ఏప్రిల్ తొమ్మిదవ తేదీన మూల్యాంకనం కేంద్రం లో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవా లాల్ నాయక్ మరియు సెక్రటరీ జనరల్ భాస్కర్ జిల్లా విద్యాధికారి సుధాకర్ గారికి తెలియ జేయడం జరిగింది.ఈ నెల 25,26 మరియు 27 వ తేదీ ల యందు విజయవాడ లో రిలే నిరహార దీక్షలు ఫ్యాప్టో చేపడుతుందని ఇస్మాయిల్ గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కర్నూలు జిల్లా చైర్మన్ సేవా లాల్ నాయక్, సెక్రటరీ జనరల్ భాస్కర్, కర్నూలు జిల్లా ఎ పి జె ఎ సి సెక్రటరీ జనరల్ ఇస్మాయిల్, నవీన్ పాటిల్ (యు టి ఎఫ్),జనార్దన్ (ఎస్ టి యు), సుంకన్న (ఎస్ టి యు), యోగీశ్వరుడు (ఎ పి టి ఎఫ్ 257), వెంకట శేషయ్య (ఎ పి టి ఎఫ్ 1938), నాగార్జున (ఆప్టా), నారాయణ (హెచ్ ఎం ఎ) మొదలైన నాయకులు పాల్గొనటం జరిగింది.

# క్రైస్తవులకు పవిత్రమైన రోజు ఈస్టర్



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 5:** క్రైస్తవ సోదరులకు అతి పవిత్రమైన రోజు ఈస్టర్. చెడు మరియు మరణం పై సాధించిన విజయం. ఆశా జీవనం పునరుద్ధరణను సూచిస్తుంది. ఏసుక్రీస్తు శిలువ వేయబడిన మూడవ రోజున మరణాన్ని జయించి పునరుత్తానుడైన సంఘటనను స్మరించుకుంటూ క్రైస్తవులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ. సాధారణంగా 40 రోజుల ఉపవాసం కాలం తర్వాత మార్చి 22 నుండి ఏప్రిల్ 25 మధ్య వచ్చే ఆదివారం నాడు ఈస్టర్ పండుగను జరుపుకుంటారు. మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు యేసు క్రీస్తు అంటూ బండి ఆత్మకూరు మండలంలోని పార్లపల్లి,ఏ కోడూరు, కడమల కాలువ, నారాయణపురం తదితర గ్రామాలలో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్నపల్లెలో జరిగిన ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రార్థన సమావేశంలో పాస్టర్ రేవరేండు డేవిడ్ లాంబర్డ్ ప్రసంగిస్తూ గుడ్ ఫ్రైడే రోజు సిలువపై ప్రాణాలు విడిచిన ఏసుక్రీస్తు మూడవ రోజున సమాధి నుంచి లేచి భక్తులకు దర్శనమిస్తాడని అన్నారు. ఏసుక్రీస్తు సమాధిలోనించి వచ్చిన సందర్భంలో ఈస్టర్ పండుగను నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులు తమ బంధువులకు, ఆత్మీయులకు సంబంధించిన సమాధుల వద్ద వేకువజామున స్మరించుకున్నారు. రంగులను చల్లుకొని తమ ఆనందాన్ని చాటుకున్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం





## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ యువత బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 05(నంది పత్రిక):–** దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న విక్టోరియా రీడింగ్ రూమ్ వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి ఆయన విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావలి ఆల్ఫోన్స్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పూర్వం సమాజంలో ఉన్న అసమానతలను గుర్తుచేసుకుంటూ, మానవ గౌరవాన్ని కాపాడేందుకు జరిగిన మార్పులు ఎంతో కీలకమని చెప్పారు. ఒకప్పుడు మనుషులే మలమూత్రాలను మోసే పరిస్థితులు ఉండేవని, అలాంటి దృశ్యాలు ఎంతో బాధ కలిగించేవని గుర్తు చేసుకున్నారు. అప్పటి పరిస్థితుల్లో సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టిన నేతల్లో ఎన్టీ రామారావు ఒకరని మంత్రి కొనియాడారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదేనని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ అంశాలపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థను గౌరవించాల్సిన బాధ్యత అందరిదేనని, అయితే బాధిత వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన వ్యక్తి అని, కానీ కొన్ని పరిస్థితుల వల్ల ఆ అవకాశం కోల్పోయారని అభిప్రాయపడ్డారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసి, సుస్థిర వ్యవసాయం ద్వారా ఆర్థికాభివృద్ధిని పెంచాలని తెలిపారు. హరిత విప్లవానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తుచేశారు. భారతరత్నకు డిమాండ్ బాబు జగ్జీవన్ రామ్ మరియు ఎన్టీ రామారావుకు భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని డిమాండ్ చేస్తూ, ఇందుకు సంబంధించిన ఉద్యమాన్ని కొనసాగిస్తామని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ జీవితం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అట్టడుగున ఉన్న వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో కార్మిక చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ, చట్టాల సహాయంతో సాధారణ వ్యక్తి కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, దీనికి బాబూజీ జీవితం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం వివిధ లేబర్ యూనియన్లు సమస్యల పరిష్కారంలో ఐక్యతతో ముందుకు రావడానికి కార్మిక చట్టాలే పునాది అని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం మరియు ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా జీడీపీ వృద్ధి సాధ్యమవుతుందని, సుస్థిర వ్యవసాయం దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అభివృద్ధికి బాబూజీ హయాంలో జరిగిన హరిత విప్లవం పునాది వేసిందని, ఆ అవగాహనను మరింతగా విస్తరించుకోవాలని సూచించారు. బాబు జగజ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకుంటూ, 1971 ఇండో–పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చూపిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్మరణీయమని, అలాగే రైల్వే శాఖా మంత్రిగా మరియు ఉప ప్రధానమంత్రిగా కూడా ఆయన విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. పుస్తక పఠనం, అనుభవజ్ఞులతో సంభాషణ మరియు పరిసరాల పట్ల అవగాహన ద్వారా ఆయన జ్ఞానాన్ని పెంపొందించుకుని అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తి దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలన్నది ఆయన ఆకాంక్ష అని గుర్తుచేశారు. జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న ఆటంకాలను అధిగమించే ధైర్యం మరియు పట్టుదల ఉంటే ఎవరికైనా ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగస్వామి, ఏ. చిన్న వెంకట సుబ్బయ్య, దండు వీరయ్య, ఎన్. లక్ష్మన్న, బి. బెనర్జీ, ఎస్. జీవన్ రాజ్, చెన్నమ్మ, రవికాంత్, సి.ఏం. శ్రీనివాసులు, జి. బాలస్వామి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి, కర్మచారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 05(నంది పత్రిక):–** నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు చందా



**బనగానపల్లె ఏప్రిల్ 5నందిపత్రిక** శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి నెల్లూరు వాస్తవ్యులు కీ"శే" కర్నాటి పిచ్చయ్య వారి ధర్మపత్ని కీ"శే" కర్నాటి రమణమ్మ మరియు వారి కుమారుడు హరి ప్రసాద్ ధర్మపత్ని హరితాక్రిష్ణ వారి కుటుంబ సభ్యులు ఆదివారం నందవరం ఆలయ అభివృద్ధి కొరకు రూ.50,116/- చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో తిరుపతి డిఎస్పీ పూజలు..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం ప్రతినిధి. నంది పత్రిక. ఏప్రిల్ 5.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు తిరుపతి పోలీస్ ప్రైమరీ ట్రైనర్ (పిటిసి) డిఎస్పి రాజగోపాల్ రెడ్డి సతీ సమేతంగా ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, వీరయ్య స్వామి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శేష వస్త్రములు, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు.

**2. ఆలయ అభివృద్ధికి, అన్నదానమునకు 45 వేలు విరాళం..!** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు అభివృద్ధి నిమిత్తం భక్తులు నలబై ఐదు వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆదివారం తెలిపారు. గోస్పాడు మండలం యాళ్ళూరు కు చెందిన మణిదీప్ రెడ్డి 25,000-/, కానాల పల్లె గ్రామానికి చెందిన భూపతి నాగశేషు లలిత సరస్వతి 10,516-/లు, కోవెలకుంట్ల పట్టణమునకు చెందిన దొంతి రెడ్డి శంకర్ రెడ్డి ఉమాదేవి 10,116-/లు విరాళంగా సమర్పించారు, వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా. బాబూ జగ్జీవన్ రాం



## డా. బాబూ జగ్జీవన్ రాం సేవలు భావితరాలకు స్ఫూర్తి దాయకం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక....**భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా. బాబూ జగ్జీవన్ రాం అని, వారి సేవలు భావితరాలకు స్ఫూర్తి దాయకం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.ఆదివారం 119వ జయంతి సందర్భంగా ఆర్.ఎస్. కూడలి ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రాం గారి విగ్రహానికి జిల్లా కలెక్టర్, కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ, ప్రజాసంఘాల నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన డా. బాబూ జగ్జీవన్ రామ్ గారు చిన్ననాటి నుంచే అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సామాజిక సమానత్వానికి కట్టుబడి ఉన్నారు. విద్యార్థి దశలోనే వివక్షకు వ్యతిరేకంగా నిలబడి, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రేరణ పొందిన ఆయన, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. డా. జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్యం తర్వాత కేంద్ర మంత్రివర్గంలో అనేక ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించారన్నారు. వ్యవసాయం, రక్షణ, కార్మిక శాఖలలో ఆయన చేసిన సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదపడ్డాయన్నారు. ముఖ్యంగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు, పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయన్నారు. 1946 నుండి 1979 వరకు వివిధ కీలక పదవుల్లో పనిచేసిన ఆయన, 1977లో ఉప ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించారన్నారు. ఆయన నాయకత్వంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు అమలయ్యాయన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమైనన్నారు. సమాన అవకాశాలు, విద్య, ఉపాధి కల్పనలో ఆయన చేసిన కృషి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిందన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు మార్గదర్శకం అని, సమాజానికి సేవ చేయాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన బోధించారని కలెక్టర్ తెలిపారు. ఆయన చేసిన సేవలు, ఆయన చూపించిన మార్గం దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, డా. బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్య, వసతి, ఆరోగ్య సదుపాయాల మెరుగుదలకు సమగ్ర చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రీ-మెట్రిక్, కళాశాల వసతి గృహాల నిర్వహణను మరింత బలోపేతం చేసి, విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో 29 ప్రీ-మెట్రిక్ వసతి గృహాల్లో 5165 మంది, 8 కళాశాల వసతి గృహాల్లో 1403 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులకు నోటుబుక్స్, బెడ్ షీట్లు, పాత్రలు పంపిణీ చేయడంతో పాటు, పౌష్టికాహారం మరియు మిల్లెట్ ఆధారిత ఆహారం అందిస్తున్నామని చెప్పారు. వసతి గృహ భవనాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, మరమ్మత్తులు, టాయిలెట్లు, బాత్రూములు, మస్కిటో మెష్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. విద్యా ఫలితాల పరంగా గత ఏడాది పదో తరగతిలో 97.91%, ఇంటర్మీడియట్‌లో 92.36% ఉత్తీర్ణత సాధించామని, ఈ సంవత్సరం 100% ఫలితాల లక్ష్యంతో చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ద్వారా కోట్ల రూపాయలు జమ చేయడంతో పాటు "తల్లికి వందనం" పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 169 మంది ఎస్సి అభ్యర్థులకు (పు+121, స్త్రీ48) మూడు నెలలపాటు వసతి, శిక్షణతో కూడిన ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ నిర్వహించగా, 32 మంది అభ్యర్థులు కాల్ లెటర్స్ సాధించారన్నారు.. బెస్ట్ అవైలబుల్ స్కూల్ (డే స్కాలర్ & రెసిడెన్షియల్) పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారు.అదేవిధంగా



ఎస్సి కుటుంబాలకు ఉచిత విద్యుత్, నాబార్డ్ కింద గూడూరు బాలికల వసతి గృహం మరియు కంబాలపాడు బాలుర వసతి గృహాల నిర్మాణానికి మొదటి విడతగా మొత్తం రూ.3.00 కోట్లు (ప్రతి భవనానికి రూ.1.50 కోట్లు చొప్పున) నిధులు విడుదల చేయబడినాయని సంబంధిత పనుల టెండర్ ప్రక్రియ పూర్తై, ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, డిఎస్పి మహబూబ్ బాషా,ఏపీ డబ్ల్యూ ఐ డి సి డైరెక్టర్ నాగముని, డివిఎంసి సభ్యులు మాలతి, సురేష్ గౌడ్,మద్దిలేటి, మధు నాయక్, ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు రాజకుమార్ అనంతరత్నం మాదిగ, కైలాస్ నాయక్, యోగేష్ నాయక్,చంద్రప్ప కె వెంకటేష్ సోమ సుందర్ మాదిగ నాగేశ్వరి ఎన్సీహెచ్ బజారన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 118 వ డా.బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు.....

## సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు...




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 05(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డా.బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలను ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్, ప్రముఖంగా 'బాబూజీ' అని పిలవబడే దళిత నాయకుడు, 5 ఏప్రిల్ 1908 న బీహార్‌లో జన్మించారు. అతను బీహార్‌లోని అర్రా టౌన్ స్కూల్‌లో ఉన్నత పాఠశాలలో చదివాడు, ఈయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరు. 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు. ఆయన చూపిన బాటలో మనమందరం సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, సురేష్ బాబు ఆర్ ఎస్ ఐ లు కాశీ చరణ్, ఉమామహేశ్వర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాసులు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవలకు గౌరవ నివాళి

## సర్పంచ్ రమణారెడ్డి కి ఘన సన్మానం

**పోరుమామిళ్ల,ఏప్రిల్ 5 (నంది పత్రిక ):**పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయతీ సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి పదవి విరమణ సందర్భంగా ఆయన ప్రియ శిష్యుడు, పేపర్‌పేట ఇంచార్జ్ బండారి నారాయణ ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన విధానం, ప్రజల పట్ల చూపిన సేవాభావం గురించి కొనియాడారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. అనంతరం శాలువా కప్పి, సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో నివాళులు అర్పించిన బీజేపీ కోడుమూరు ఇంచార్జి వేల్పుల గోపాల్

**కర్నూలు నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు మండలం సి.బెలగల్ మండలం నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా వేల్పుల గోపాల్ మాట్లాడుతూ బాబుజీ అంటరాని వారి శ్రేయసుకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగజీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5 న జన్మించారు తండ్రి శోభి రామ్, తల్లి వసంతి దేవి బీహార్ లోని షాహాబాద్ (ఇపుడు భోజపూర్) జిల్లా లోని చంద్వ అనే చిన్న గ్రామంలో జన్మించారు కుల ఆదరిత వివక్షను ఎదురుకొంటున్నపటికి బనారస్ హిందూ విశ్వ విద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి తరువాత కలకత్తా విశ్వవిద్యాలం నుండి పట్టభద్రులయారు 1936-1986 మధ్య 50 సంవత్సరాలపాటు నిరంతరం పార్లమెంట్ సభ్యుడిగా ప్రపంచం రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయులైన దళిత నాయకులలో ఒకరుగా పేరుగటించారు 1971 భారత్ మరియు పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేసారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో పాల్గొన్నారు హరిత విప్లవం విజయవంతం చేయడంలో కిలక పాత్ర పోసించాడు జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు భారత ఉప ప్రధాన మంత్రిగా పని చేశారు స్వాతంత్ర భారత దేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుండి అయన 1986 వరకు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. భారత దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన క్యాబినెట్ మంత్రి గా రికార్డు దక్కించుకున్నారు. 1934 లో భారీ భూకంపానికి బీహార్ అతలాకుతలం అయితే సామజికంగా సేవాలాందించి ఆర్థులను ఆదుకున్నారు, అంటరానితనాన్ని నిర్మూలించడానికి చేసిన కార్యక్రమంలో అయన చురుకుగా పాల్గొన్నారు. బాబూజి అని పిలుపించుకున్నా అయన నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు,



చూపిన సంస్కరణ మార్గాలను గుర్తుచేసుకొంటూ ఆయనా జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త బాబూజీ జయంతి బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన ఆయన, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా భారత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. "సమతా దివస్" గా కూడ జరుపుకుంటున్నాము సామాజిక పోరాటం దళితుల వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుడిగా ఆయన ప్రసిద్ధులు, 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా వివిధ శాఖలు రక్షణ, వ్యవసాయ, కార్మిక సమర్ధవంతంగా నిర్వహించారు. ఆదర్శాలు సామాజిక సమనత్వం, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శం దేశంలోని అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా బాబూజీని గుర్తు చేసుకుంటున్నామాన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దేవన్న వెంకటేశ్వర్లు సుభాకర్ రవిప్రతాప్ దేవదాసు వెంకటేశ్వర్లు భాస్కర్ సురేష్ వెంకటేశ్ రాజు ఆనంద్ వేదవ్యాస్ మధుతారక్ భీమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు పవిత్రమైన రోజు ఈస్టర్



**వెలుగోడు ఏప్రిల్ 05 నంది పత్రిక:** క్రైస్తవ సోదరులకు అతి పవిత్రమైన రోజు ఈస్టర్. చెడు మరియు మరణం పై సాధించిన విజయం. ఆశా జీవనం పునరుద్ధరణను సూచిస్తుంది. ఏసుక్రీస్తు శిలువ వేయబడిన మూడవ రోజున మరణాన్ని జయించి పునరుత్తానుడైన సంఘటనను స్మరించుకుంటూ క్రైస్తవులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ. సాధారణంగా 40 రోజుల ఉపవాసం కాలం తర్వాత మార్చి 22 నుండి ఏప్రిల్ 25 మధ్య వచ్చే ఆదివారం నాడు ఈస్టర్ పండుగను జరుపుకుంటారు. మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు యేసు క్రీస్తు అంటూ వెలుగోడు మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపురంలో జరిగిన ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రార్థన సమావేశంలో పాస్టర్ ప్రసంగిస్తూ గుడ్ ఫ్రైడే రోజు సిలువపై ప్రాణాలు విడిచిన ఏసుక్రీస్తు మూడవ రోజున సమాధి నుంచి లేచి భక్తులకు దర్శనమిస్తాడని అన్నారు. ఏసుక్రీస్తు సమాధిలోనించి వచ్చిన సందర్భంలో ఈస్టర్ పండుగను నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులు తమ బంధువులకు, ఆత్మీయులకు సంబంధించిన సమాధుల వద్ద వేకువజామున స్మరించుకున్నారు. రంగులను చల్లుకొని తమ ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ భర్త కే. ధనమయ్య మరియు సంఘం పెద్దలు, ఎం. రత్నమయ్య,జి. చెన్నయ్య, సిహెచ్. దిబ్బన, సిహెచ్ సుధాకర్, ఎ.రమేష్, కే.యేసు. తదితరులు పాల్గొన్నారు.

# గెత్సేమనే చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట్ల రాఘవేంద్ర రెడ్డి




**నంది పత్రిక -డోన్** లోక రక్షకుడైన యేసు క్రీస్తు పునరుత్థాన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం డోన్ పట్టణంలోని గెత్సేమనే చర్చిలో ఈస్టర్ పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమానికి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చర్చి వద్దకు చేరుకున్న రాఘవేంద్ర రెడ్డి కు చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు స్థానిక క్రైస్తవ సోదరులు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, దైవాశీస్సులు అందజేశారు.ప్రార్థనా అనంతరం కోట్ల రాఘవేంద్ర రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. యేసు క్రీస్తు పునరుత్థాన దినోత్సవం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఆరోగ్యం మరియు అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈస్టర్ పర్వదినం కేవలం పండుగ మాత్రమే కాదు అది ప్రేమ, సేవ త్యాగానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో సద్బుద్ధి, సౌభ్రాతృత్వం పరస్పర సహకారం పెరగడానికి ఈ రోజు మనందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలోనూ శాంతి, ఆనందం నిండాలని తాను ప్రభువును ప్రార్థిస్తున్నట్లు తెలియజేస్తూ క్రైస్తవ సోదరులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీమ సుధాకర్ రెడ్డి,బత్తుల రమేష్ రెడ్డి,సుదర్శన్,సతీష్, చర్చి నిర్వాహకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూలతోట కొట్టాలకు పూర్వ వైభవం

## బిటిరోడ్డును పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్



**శిరివెళ్ల : (నంది పత్రిక)** మౌలిక వసతులు లేక రహదారి సౌకర్యం కరువై గ్రామం ఖాళీ అవుతున్న సమయంలో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. యర్రగుంట్ల నుండి పూల తోట కొట్టాల వరకు నూతన రహదారి సౌకర్యం ఏర్పడడం వల్ల పూలతోట కోట్టాల గ్రామానికి పూర్వ వైభవం సంతరించుకుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. శిరివెళ్ల మండలం యర్రగుంట్ల మజారా పూలతోట కొట్టాల సెట్లర్స్ గ్రామం ఒకప్పుడు పాడి పంటలతో అందమైన ఆహ్లాదకరమైన వాతావర అచ్చమైన పల్లె వాతావరణం నిదర్శనంగా ఉండేది. గ్రామం ఏర్పడినప్పటి నుండి 2025 వరకు రహదారి సౌకర్యం సరిగా లేక గ్రామంలోని ప్రజలు రైతులు విద్యావంతులు తమ తమ వ్యవసాయ పంట పొలాలను ఇతర రైతులకు కౌలుకు ఇచ్చి పాడి గేదేలను అమ్ముకొని సుదూర ప్రాంతాలకు వలస వెళ్లారు. ప్రస్తుతం గ్రామంలో 15 కుటుంబాలలోపు వారు మాత్రం నివసిస్తున్నట్లు పలువురు తెలియజేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బీటీ రోడ్డు మరియు సిసి రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం వల్ల మార్చి మొదటి వారంలో భూమి పూజ చేశారు. నూతన రహదారికి భూమి పూజ చేసిన నెల రోజుల వ్యవధిలోనే వేగవంతంగా రహదారి నిర్మాణం చేపట్టారు. పంచాయతీరాజ్ శాఖ డీఈ, ఏఈ, క్వాలిటీ కంట్రోల్ శాఖ తదితర అధికారులు రహదారి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా వేగవంతంగా సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్ ను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా వెంకటాపురం, పూలతోట కొట్టాల, వణికం దిన్నె, యర్రగుంట్ల వీరారెడ్డిపల్లె, తదితర గ్రామాల రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములకు సైతం ఈ రహదారి ఎంతగానో దోహదపడుతుందని భూముల విలువలు సైతం పెరిగాయని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. వర్షాకాలం ఎంతగానో ఇబ్బంది పడ్డ పూలతోట కొట్టాల గ్రామ ప్రజలు సుమారు 75 సంవత్సరాల అనంతరం నేడు రహదారి సౌకర్యం లభించడం పట్ల ఊరు వదిలి వలస వెళ్లిన కొన్ని కుటుంబాల ప్రజలు తిరిగి స్వగ్రామం చేరుకోవాలన్న పునరాలోచనలో పడ్డట్టు తెలిసింది.

# బిజీనవేముల లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నందికొట్కూరు ఏప్రిల్ 5(నంది పత్రిక )**నంది కొట్కూర్ మండలం బిజినవేముల గ్రామంలో రాజ్యాంగ పరిరక్షకులుదళిత ఆశకిరణం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని మరియు దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. 'బాబూజీ'గా ప్రసిద్ధి చెందిన ఆయన, సామాజిక న్యాయం, అంటరానితన నిర్మూలన మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారని కమిటీ అధ్యక్షులు తెలియజేశారు. కార్యక్రమానికి విగ్రహాల కమిటీ సలహా దారులు, శ్రీ జె ఈశ్వర్, సుదర్శనం, కృష్ణ కమిటీ ప్రసిడెంట్అడ్డాకుల వెంకటేష్, సెక్రటరీ తలారి నాగరాజు, కల్లు గీత కార్మిక నాయకులు లక్మీశ్వర్ గౌడ్,వెంకటరమణ, రామరాజు, సుధాకర్, వర్ల రాజు మరియు బీసీ నాయకులు గోపాల్, శివ లింగం,పైకావలి వెంకటరమణ, శివప్ప, పెద్ద లక్ష్మన్న సలాం, కృష్ణ నాగస్వామి పాల్గొన్నారు.

# హోరాహోరీగా బండలాగుడు పోటీలు.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 05 (నంది పత్రిక):** మండలంలోని చిన్నకంబాలూరు గ్రామంలో ఆదివారం వృషభములకు బండలాగుడు పోటీలు హోరాహోరీగా నిర్వహించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలలో ఆరు జతల వృక్షభములు పాల్గొన్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన వృషభములకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. అలాగే సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

## డిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తాం.



**కర్నూలు నందిపత్రిక :** భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, 'బాబుజీ' పిలవబడే బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివని డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్ కొనియాడారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) ఆధ్వర్యంలో స్థానిక ఆర్ ఎస్ రోడ్డు సర్కిల్ నందు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, సామాజిక విప్లవకారుడిగా బాబుజీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అదేవిధంగా సుదీర్ఘ కాలంగా పార్లమెంటేరియన్ గా,కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశాభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర అద్వితీయమని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖా మంత్రిగా 'హరిత విప్లవం' ద్వారా దేశాన్ని ఆహార సంక్షోభం నుండి గట్టెక్కించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. బాబుజీ ఆశయాల సాధన కోసం, దళిత,అణగారిన వర్గాల హక్కుల రక్షణ కోసం డిహెచ్ పిఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు నాగరాజు, శ్రీను,రమేష్,ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కురుబ సంగం ఆత్మీయ సమావేశంలో మంత్రి సవిత



**కర్నూలు, నంది పత్రిక..** ..కర్నూలు పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కురుబ సంగం నాయకుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత & జౌళి శాఖల మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కురుబ సంఘం అభివృద్ధి, సంఘ ఐక్యత మరియు భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో విస్తృతంగా చర్చించారు. కురుబ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.సమావేశంలో ముఖ్యంగా సంఘ ప్రతిష్టను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర కురుబ సంగం నాయకులు ఏకాభిప్రాయంతో రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన ఎస్.కే. మల్లికార్జునను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ఆయనకు అభినందనలు తెలుపుతూ, సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కురుబ సంఘం నాయకులు, సభ్యులు, అలాగే పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రాష్ట్ర కురుబ సంఘం కమిటీ వివరాలు

అధ్యక్షుడు:ఎస్.కే. మల్లికార్జున
గౌరవ అధ్యక్షుడు: తట్టే అర్జునరావు
వర్కింగ్ ప్రెసిడెంట్: రెడ్డి ప్రసాద్
ఉపాధ్యక్షులు:
కర్నూలు శ్రీనివాసరావు,
మదనపల్లి లక్ష్మన్న,
గుంటూరు సత్యనారాయణ రాజు, నంద్యాల శ్రీరాములు
జనరల్ సెక్రటరీ: ఏలూరి సూర్యనారాయణ
కోశాధికారి:లి సంతల శ్రీరాములు
కార్యదర్శులు:
మహేంద్ర (కర్నూలు),
చెన్నప్ప (కొత్తచెరువు),
దోనస్వామి (అనంతపురం), వెంకటేశ్వరరావు (మచిలీపట్నం), రఘు (రాయచోటి),
కాంతారావు (పీలేరు)
ప్రచార కార్యదర్శులు:
ఆదోని సంతోష్,
పెనుకొండ రామాంజినేయులు, తిరుపతి శ్రీనివాసులు,
బాపట్ల పరమేశ్వరరావు,
బక్క రామకృష్ణ..

# ఘనంగా పునరుత్థాన పండుగ వేడుకలు.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 05 (నంది పత్రిక):** మండలంలోని క్రైస్తవులు ఆదివారం పునరుత్తాన పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద కంబలూరు, బీరవోలి, పేరూరు ,నరసాపురం, తిమ్మనపల్లి ,మందలూరు, చందలూరు, చిన్న కంబలూరు, రుద్రవరం తదితర గ్రామాలలో క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో రెవరెండు సురేష్ బాబు ఈస్టర్ పండుగ విశిష్టతను క్రైస్తవ సంఘస్తులకు వివరిస్తూ లేఖనాల నెరవేర్పుకై ఏసుక్రీస్తు మానవ రూపంలో ఈ లోకానికి వచ్చి సర్వమానవాళి రక్షణార్థమై ఆయన సిలువలో మృతి చెంది మూడవ దినమున ఆయన తిరిగి పునరుత్థానుడు అయ్యాడని అంటే మృతి చెంది తిరిగి లేచినాడని అర్థమన్నారు. దీంతో లేఖనాల నెరవేర్పు జరిగిందన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా చిన్నకంబలూరు గ్రామంలో క్రైస్తవ సోదరులు రాష్ట్రస్థాయి లో వృషభ రాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. క్రైస్తవ సోదరులు వసంతోత్సవాన్ని నిర్వహించు కున్నారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్ :-

## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



**కర్నూలు నందిపత్రిక** మేరునగధీరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారని మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని సుధాకర్ బాబు అభిప్రాయ పడ్డారు. విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని సుధాకర్ బాబు తెలియజేశారు. ఈ రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్ రామ్ గారి 119 వ జయంతి కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ముందుగా పార్టీ కార్యాలయం నందలి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఐదు రోడ్ల సర్కిల్ నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, డిసిసి మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యు సత్యరాజు, దేవదాసు మొదలగువారు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలు.. స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ

**రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యం పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ.**

**కలెక్టర్ కార్యాలయానికి నివేదిక సమర్పించిన మండల ప్రత్యేక అధికారి**



**నంద్యాల నంది పత్రిక ఏప్రిల్ 05 :** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామపంచాయతీలకు కొత్తగా నియమితులైన ప్రత్యేక అధికారులను ఆయా మండలాల్లోని ప్రాథమిక ఆంధ్ర ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వాటి నివేదికలు జిల్లా కార్యాలయాన్ని పంపాలని ఆమె ఆదేశించారు. ఇందులో భాగంగా రుద్రవరం మండలానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన రెహమాన్ వ్యవసాయ మార్కెట్ అసిస్టెంట్ డైరెక్టర్ స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, వైద్యాధికారులు, సిబ్బంది పనితీరు పై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం ప్రత్యేక అధికారి రెహమాన్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. అందులోని దస్త్రాలు, సిబ్బంది వివరాలు వారి పనితీరుపై ప్రజలతో వివరాలడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రజలతో పమేకమై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు సిబ్బంది అధికారులు వైద్యులు ఎలా సేవలు చేస్తున్నారు ప్రజలతో ఎలా ప్రవర్తిస్తున్నారు వారి విధుల పట్ల ప్రజల అభిప్రాయాలను అలాగే వారు విధులకు హాజరవుతున్నారా లేదా వాటిపైన మీ అభిప్రాయాలను తెలుపమని ప్రజలను అడిగినట్లు తెలిపారు, అందులో భాగంగా సుమారు 20 మంది గ్రామస్తులను వివరాలు అడగగా అందులో సుమారు 15 నుంచి 16 మంది మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారన్నారు. అలాగే వైద్యులు కూడా తమ విధుల పట్ల ఎక్కడా నిర్లక్ష్యంగా వహించకుండా రోగులకు సేవలు చేస్తున్నారని చెప్పినట్లు ఆయన వెల్లడించారు. వైద్యురాలు డాక్టర్ శ్రావణి స్థానికంగా నివాసం ఉంటు ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. ఒకరిద్దరు మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగ చేసుకోలేదని మేము అటు సైడ్ వెళ్లాల్సిన అవసరం రాలేదని చెప్పారన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ అలాగే ప్రాథమిక ఆరోగ్య వైద్యుల సేవల వివరాలు అన్నిటిని జిల్లా కలెక్టర్ రాజకుమారి కి ప్రత్యేక నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీకి రావడం జరిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వివరాల మేరకు వైద్యురాలు డాక్టర్ శ్రావణి పైన కొందరు దురుద్దేశంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నట్లు తేలిందని వైద్యురాలు ఇక్కడే మండల కేంద్ర హెడ్ క్వార్టర్ లో నివాసం ఉంటున్నట్టు కూడా ప్రజలు ధృవీకరించారని తెలిపారు. పత్రికలు పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వాలకు అనుసంధానంగా ఉండాలని అవాస్తవాలు ప్రచురించకూడదని ఏదైనా అధికారులు వివరణ ఇచ్చినప్పుడు ఆ వివరాలు సమగ్రంగా అర్థం చేసుకొని ప్రచురించాలని ఇష్టారితిన ప్రచురించరాదు అని కూడా హితవు పలికాడు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు:ఈవో



**మహానంది,ఏప్రిల్ 05 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం కొరకు వేసవికాలం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈవో మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దృష్టిలో ఉంచుకుని భక్తులకు చలువ పందిళ్లు,కొబ్బరి పీచు మ్యాట్లు ఏర్పాటు చేశామన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం నీడను ఏర్పాటు చేసిన ఈవో,అధికారులకు భక్తులు కృతజ్ఞతలు తెలుపుతూ..సంతృప్తి వ్యక్తం చేశారు.

## క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలం-ఫాదర్ జోసఫ్

**- నంద్యాలలో ఘనంగా క్రీస్తు పునరుత్థాన వేడుకలు**

**- క్రీస్తు పునరుత్థానంలో జీవించాలని పిలుపునిచ్చిన దైవ సేవకులు**

**- ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు**



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 5( నంది పత్రిక )** క్షమించడంలోనే నిజమైన విజయం ఉందని చాటిచెప్పిన క్రీస్తు త్యాగాన్ని స్మరించుకోవాలని, క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూల స్తంభం అని నంద్యాల ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం డీన్, విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కె. దేవస్య జోసెఫ్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు పునరుత్థానంలో జీవించాలని ఆయన కోరారు. నంద్యాల జిల్లాలోని ఆయా క్రైస్తవ మందిరాల్లో ఆదివారం క్రీస్తు పునరుత్థాన వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జాగరణ, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ఆరోగ్య మాత పుణ్యక్షేత్రంలో నిర్వహించిన వేడుకల్లో ఫాదర్ జోసెఫ్ మాట్లాడుతూ దేవుడు తనకు అత్యంత విధేయుడైన తన కుమారుని మరణంలో నుంచి జీవములోనికి దాటించాడన్నారు. ఏసు పునరుత్థానులై మరణాన్ని జయించడం దేవుడి గొప్ప సంకల్పం అని కొనియాడారు. సమాజం మేలుకై సేవా విధానాన్ని శుద్ధ హృదయంతో ఆచరించడం ద్వారా దేవుడి మెప్పు పొందగలమని, దేవుడిపై ఆధారపడిన జీవితాలు పురోగమనం సాధించే స్థితిలో ఉంటుందని తెలిపారు. క్రైస్తవ జీవితానికి క్రీస్తు పునరుత్థానం గొప్ప పునాది అని చెప్పారు. వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## నూతన యూనిట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 5 నంది పత్రిక** ఆళ్లగడ్డ తాలూకా యూనిట్ జాయింట్ యాక్షన్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎన్జీవోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ దస్తగిరి రెడ్డి హాజరయ్యారు . ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక పెన్షనర్ల తరపున అన్ని రకాల సమస్యలపై పోరాటం జరిపేందుకు నూతన జేఏసీ ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా నూతన జాయింట్ యాక్షన్ కమిటీ పలు అంశాలను చర్చించి రాబోయే రోజుల్లో వాటిని అమలు చేసే విధంగా పోరాటాలు చేయాలని సభ్యులు కోరారు.

## గాయాలతో 7,000 అడుగుల కొండ ఎక్కి... ఇరాన్ సైన్యం కళ్లుగప్పిన అమెరికా పైలట్!

అది శత్రువుల అడ్డా. గాల్లో ఎగురుతున్న అమెరికా యుద్ధ విమానం ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్‌ను ఇరాన్ దళాలు కూల్చివేశాయి. అందులోని వెపన్ సిస్టమ్స్ ఆఫీసర్ (సెకండ్ పైలట్) గాయాలతో పారాచూట్ సాయంతో ఇరాన్ పర్వత ప్రాంతంలో దిగాడు. ఒంటరిగా, గాయాలతో ఉన్న అతడికి చుట్టూ శత్రు సైన్యం కదలికలు. ఆ పరిస్థితుల్లో సుమారు 24 గంటలకు పైగా అతను ప్రాణాలతో ఎలా బయటపడ్డాడనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తన శిక్షణ, క్రమశిక్షణ, భూభాగంపై అవగాహనతో అతను ఇరాన్ దళాల కళ్లుగప్పి ప్రాణాలను కాపాడుకున్నాడని సీఎన్ఎన్ తన కథనంలో వెల్లడించింది.

## పికప్ ఆనకట్ట వద్ద కుందులో పడి బాలిక మృతి



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 5:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు పికప్ ఆనకట్ట వద్ద జరిగిన ప్రమాదంలో షబానా(10) అనే బాలిక కుందులో పడి మృతి చెందింది ఆదివారం నంద్యాల మండలం కొట్టాల గ్రామానికి చెందిన షేక్ సుభాన్ భాష తమ కుటుంబ సభ్యులతో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్లపల్లి గ్రామంలో నిశ్చితార్థ కార్యక్రమానికి వచ్చారు. నిశ్చితార్థం అనంతరం ఆదివారం సాయంత్రం సంతదటూరు పికప్ ఆనకట్టను చూసేందుకు కుటుంబ సభ్యులతో అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో సుభాన్ భాష కూతురు షబానా ఆడుకుంటూ కుందునదిలో పడిపోయింది. ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు షబానా నీటిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే షబానాను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే షబానా మృతి చెందింది. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఏప్రిల్ 6న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 5నంది పత్రిక** ఏప్రిల్ 6 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవనిశీఝవ. ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఎవరీ నందినీ అగర్వాల్..? 19 ఏళ్లకే సీఏ... వరల్డ్ రికార్డు!

పట్టుదల, కఠోర శ్రమ ఉంటే వయసు కేవలం ఒక అంకె మాత్రమేనని నిరూపించింది మధ్యప్రదేశ్‌కు చెందిన నందిని అగర్వాల్. కేవలం 19 ఏళ్ల 8 నెలల 18 రోజుల వయసులో చార్టర్డ్ అకౌంటెన్సీ (జూూ) ఫైనల్ పరీక్షను క్లియర్ చేసి, ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలైన సీఏగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఈ అసాధారణ విజయంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా ఆమె పేరు నమోదైంది.మధ్యప్రదేశ్‌లోని చిన్న పట్టణం మొరేనాలో జన్మించిన నందిని, 2021లో జరిగిన సీఏ ఫైనల్ పరీక్షలో సంచలనం సృష్టించింది. దాదాపు 83,000 మంది అభ్యర్థులను అధిగమించి, 800 మార్కులకు 614 మార్కులు (76.75 శాతం) సాధించి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. దీనికంటే ముందు 16 ఏళ్ల వయసులోనే సీఏ ఇంటర్మీడియట్ పరీక్షలో ఆలిండియా లెవల్లో 31వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకుంది. చిన్నప్పటి నుంచే చదువులో చురుగ్గా ఉండే నందిని, 13 ఏళ్లకే 10వ తరగతి, 15 ఏళ్లకే 12వ తరగతి పూర్తి చేసింది. 11వ తరగతి చదువుతున్నప్పుడు తన పాఠశాలకు వచ్చిన ఓ గిన్నిస్ రికార్డు హోల్డర్‌ను చూసి తాను కూడా అలాంటి రికార్డు సాధించాలని కలలు కన్నట్లు నందిని తెలిపింది. "ఎవరూ సులభంగా బద్దలు కొట్టలేని రికార్డు సృష్టించాలని నేను అప్పటి నుంచే లక్ష్యంగా పెట్టుకున్నాను" అని ఆమె వివరించింది. ఆమె కుటుంబంలో కూడా విద్యాపరమైన ప్రతిభకు కొదవలేదు. నందిని విజయం సాధించిన అదే ఏడాది, ఆమె అన్నయ్య సచిన్ (21) కూడా సీఏ ఫైనల్స్‌లో 568 మార్కులతో అఖిల భారత స్థాయిలో 18వ ర్యాంకు సాధించడం విశేషం.

## నలుగురు విద్యుత్ ఆపరేటర్లు తొలగింపు.

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 05 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలో ని నాలుగు విద్యుత్ సబ్స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 4 గురుఆపరేటర్లను విద్యుత్ ఉన్నత అధికారులు తొలగించినట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎల్లా వత్తుల సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్ హరి, చిన్న కంబలూరు సబ్ స్టేషన్ లో పెద్దిరెడ్డి, ఆలమూరు సబ్ స్టేషన్ లో నరసింహ నాయక్, హరినగరం సబ్స్టేషన్లో ఆంజనేయులు లను ఉద్యోగంలో చేరిన సమయంలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగంలో చేరారని గుర్తించి వారిని తొలగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏఈ తెలిపారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నందికొట్కూర్ ఏప్రిల్ 5(నంది పత్రిక )**పట్టణంలోని ఏబియం పాలెం లో వైసీపీ యస్సి సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు మార్కెట్ రాజు ఆధ్వర్యంలో దేశ తొలి దళిత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతివేడుకల కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ హాజరయ్యారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మన్సూర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ జీవితం గురించీ, ఆయన తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకుల అవమానాలు పొందినప్పటికీ బాబు జగ్జీవన్ రావు ఒక గొప్ప మహోన్నతమైన ఈ దేశపు ఉప ప్రధానిగా కావడానికి ఎంతగానో కష్టపడ్డారని ఆయన తెలిపారు.బాబు జగ్జీవన్ రావు జీవితం అందరూ ఆదర్శప్రాయం తీసుకొని మనం కూడా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ వైస్ ప్రెసిడెంట్ విజ్జి , కేశవ, కౌన్సిలర్ కృష్ణ యూత్ అద్యక్షులు లడ్డూ, పట్టణ అధ్యక్షులు చరణ్ తేజ, పాన్యం నాగరాజు, రవి, జగన్, బాబు రఫీ, శంకర్, మహబూబ్, సుదీర్, ఈరోజు వారు కూడా తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ విత్ కార్యకర్తల కార్యక్రమంలో పాల్గొన్న సంధ్యా విక్రమ్ కుమార్



**కర్నూలు నందిపత్రిక** ఆదివారం "కాఫీ విత్ కార్యకర్త" కార్యక్రమంలో భాగంగా కోడుమూరు నియోజవర్గం గూడూరు మండలం మునగాల గ్రామంలో పర్యటించిన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ గ్రామంలోకి చేరుకోగానే గ్రామస్తులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అనంతరం సంధ్య విక్రమ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధికి చేస్తున్న మంచిని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మనం గ్రామంలో ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని జనసేన పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరం శ్రామికుల పని చేద్దామని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యంగా ముందరికి కదులుదామని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి , మునగాల రంగస్వామి , ప్రకాష్ రవి లక్ష్మన్న యేసయ్య రజనీకాంత్ చరణ్ మరియు భారీగా యువత గ్రామస్తులు పాల్గొన్నారు

## బంగారు ఉంగరం అప్పగింత



**మహానంది, ఏప్రిల్ 05 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం బెస్తవారిపేటకు చెందిన నాగరాజు మహానందికి వచ్చారు.ఆదివారం కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు వెళ్లారు.బయటికి వచ్చిన భక్తుడు తన వేలికి ఉన్న 3గ్రాముల బంగారు ఉంగరం కనిపించక పోవడంతో హోంగార్డు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన పారిశుద్ధ్య సిబ్బంది మేకల మూగన్న ద్వారా వెతికించి ఆలయ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు



**మహానంది ఏప్రిల్ 05 (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, ఇషాక్ బాషా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంగ్ సమాక్య రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ దర్శించుకున్నారు.ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ పర్యవేక్షకుడు సుబ్బారెడ్డి స్వాగతం పలికారు.వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి ,తీర్థప్రసాదాలు అందజేశారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కుల రహిత మహానేత బాబు జగ్జీవన్ రామ్





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు

**భీమవరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 5, నంది పత్రిక** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, కుల రహిత సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, కుల రహిత సమాజ నిర్మాణానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా దళితుల హక్కుల పరిరక్షణ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడంతో పాటు విశ్లేషణాత్మక దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. అలాగే, బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని, అనంతరం భారత ప్రభుత్వంలో కమ్యూనికేషన్స్, రైల్వే, ఆహార, వ్యవసాయ, రక్షణ వంటి కీలక శాఖల్లో బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కార్మిక చట్టాల రూపకల్పనలో ఆయన చేసిన కృషి విశేషమని, హరిత విప్లవ విజయానికి కూడా కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 1977 నుండి 1979 వరకు ఉప ప్రధాన మంత్రిగా సేవలందించిన ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలపై ముద్రించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అలాగే ఆయన జీవితంపై రూపొందించిన వీడియోను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి. అరుణ కుమారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి బాబు, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్పరాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దిరాజు, ఆశాజ్యోతి, రాజశేఖర్, జిల్లా సాంఘిక సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థునులువిద్యతో పాటు వ్యక్తిగత సామాజిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 5నంది పత్రిక** విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిగత మరియు సామాజిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు పకృతి క్షేత్రపాలకులు మధుసూదనరావు జిల్లా కలెక్టర్‌ను కలిసి "ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి?"మరియు లి గాంధీ మహాత్ముని దృష్టిలో విద్య – పర్యావరణం/పరిశుభ్రత" అనే రెండు పుస్తకాలను సుమారు 300 ప్రతులను జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఈ పుస్తకాలను ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, స్త్రీలు సమాజంలో అక్కగా, తల్లిగా, అత్తగా అనేక బాధ్యతలను నిర్వహిస్తూ సమాజ పురోగతికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతి దశలో వారు పొందిన జ్ఞానాన్ని కుటుంబ సభ్యులతో, ఇతరులతో పంచుకుంటూ సమాజాన్ని ముందుకు నడిపించే గురుతరమైన బాధ్యతను ప్రతి స్త్రీ నిర్వర్తిస్తున్నారని అన్నారు. విద్య, కుటుంబ పరిస్థితులు కారణంగా ఎంతో మంది విద్యార్థినులు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని, వారు యుక్త వయసులో తెలుసుకోవలసిన విషయ పరిజ్ఞానానికి దూరం అవుతున్నారన్నారు. నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా, వ్యక్తిగత అవగాహనలో కొంత లోపం ఏర్పడుతున్నదని, ముఖ్యంగా యుక్త వయసు విద్యార్థినులకు అవసరమైన మార్గదర్శకత్వం అందకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో పెద్దలు పిల్లలకు ప్రత్యక్షంగా విలువలు, జీవిత నైపుణ్యాలను నేర్పించేవారని, ఆ సంప్రదాయం క్రమంగా తగ్గిపోతుందని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా పొందిన జ్ఞానం చిరస్థాయిగా నిలిచి, ఇతరులతో పంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో వారి పిల్లలతో కూడా ఈ విషయాలను పంచుకోవడానికి దోహదపడుతుందన్నారు. డాక్టర్ మీసరగండ రమాదేవి రచించిన "ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి?" పుస్తకం యుక్త వయసు బాలికలకు అవసరమైన వ్యక్తిగత అవగాహనను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కొన్ని విషయాలను బహిరంగంగా చర్చించడానికి ఇబ్బంది పడే పరిస్థితుల్లో ఈ పుస్తకం మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే కోడూరి శ్రీరామమూర్తి రచించిన "గాంధీ మహాత్ముని దృష్టిలో విద్య – పర్యావరణం/ పరిశుభ్రత" పుస్తకం ద్వారా పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించవచ్చని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా సమానంగా ముఖ్యమని, గాలి, నీరు, భూమి కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవడంలో పుస్తకాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ సూచించారు.

# బడుగు,బలహీన వర్గాలు, కార్మికులు ఆశాజ్యోతి స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## డా.బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ

**ఏలూరుబ్యూరో చీఫ్ , ఏప్రియల్ 5:నంది పత్రిక** స్థానిక ఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన కొరకు అనేక ఉద్యమాలు నడిపిన సామాజిక విప్లవ యోధుడుగా బాబు జగ్జీవన్ రామ్ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. రాజకీయరంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థంగా పనిచేసి, ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థను ప్రవేశపెట్టి ఆహార సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. కార్మికులు కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరి, దేశానికి, రాష్టానికి మంచి సేవలు అందించాలని సూచించారు. కేంద్రమంత్రిగా పని చేసిన సమయంలో అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు, కార్మికులు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలని, మన పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత స్థితికి తీసుకువెళ్ళవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భారతదేశ చరిత్రలో సుమారు 30 సంవత్సరాలు కేంద్రమంత్రులు గాను, ఉపప్రధాని మంత్రిగా పనిచేయడం ఎంతో గర్వకారణం అన్నారు. వివిధ శాఖలను అలంకరించిన ఆయా శాఖలలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్రను వేశారని అన్నారు. బడుగు,బలహీన వర్గాలు కోసం అలుపు ఎరగని పోరాడిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. స్త్రీలు కూడా విద్యావిషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడంలో ప్రత్యేక దృష్టి పెట్టారని, స్త్రీలు చదువుకుంటే



కుటుంబంతో పాటు గ్రామం అంతా చదువుకున్నట్టేనని భావించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి వై.విశ్వమోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు, ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు దాసరి ఆంజనేయులు, పెద్దాడ వెంకటరమణ, అడబాల రవి, దొడ్డిగర్ల సుభమల్లిక్, కడిమి యోహాను, నల్లిమిల్లి శంకర్, డా.పొలిమేర హరికృష్ణ, మేతర అజయబాబు, పలు సంఘాలు నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి.

## ఎస్సీ, ఎస్టీ, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.



**మహబూబాబాద్, ఏప్రిల్ 05(నంది పత్రిక)**:జిల్లా కేంద్రంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీహార్ లోని చిన్న కుగ్రామంలో జన్మించిన డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ కృషి, పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటు, వర్గీకరణ తదితర అంశాలపై దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. నేటి తరాలకు డా. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమనీ, యువత ఆయన బాటలో పయనించి అభివృద్ధిలో జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యను అందించాలనే ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని, తద్వారా కులరహిత సమాజం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలోని వెనుకబడిన వర్గాలకు ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వంచే కల్పించే ప్రతి అభివృద్ధి పథకాలను అందించడమే జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అంతకుముందు వివిధ సంఘాల ప్రతినిధులు, ఆర్డీవో, జిల్లా అధికారులు రైల్వే స్టేషన్ ముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు దేశి రామ్ నాయక్, సబిత, రాజేంద్రప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# కొంప ముంచిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్





## నిరాశ్రయులైన ప్రమాద బాధితులు బాధితులకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే శిరీషాదేవి నిత్యావసర సరుకులు బియ్యం అందించిన ఎమ్మెల్యే

**రంపచోడవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 5నంది పత్రిక** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పేదల పాలిట శాపంగా మారింది. అందరూ ఈస్టర్ పండుగ వాతావరణంలో ఉంటే ఆ కుటుంబాలను విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నిరాశ్రయులను చేసింది. వివరాల్లోకి వెళితే అడ్డతీగల మండలం కోనలోవ గ్రామంలో నిరుపేదల తాటాకు ఇళ్లపై విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రూపంలో తీవ్ర నష్టాన్ని చవిచూపింది. కోనలోవ గ్రామానికి చెందిన చెవ్వేటి రత్నమ్మ, దూలపల్లి మార్తమ్మ, ఎల్లబెల్లి వెంకటేశులు, కొమ్ముకూరి సూర్యకాంతం లకు చెందిన తాటాకు గృహాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆదివారం ఉదయం ప్రమాదానికి గురయ్యాయి. దీనితో ఆయా కుటుంబాలు కట్టుబట్టలతో వీధిన పడ్డారు. విషయం తెలుసుకున్న రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి హుటాహుటీన సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడిన ఆమె వారి బాధను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి జరిగిన నష్టంపై క్షుణ్ణంగా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితులకు తన స్వంత ఖర్చులతో నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. ప్రభుత్వం ద్వారా కూడా నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రూపంలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సదరు విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక , రెవెన్యూ సిబ్బందికి సమచారం అందించగా వారు వచ్చి మంటలు అదుపులోకి తీసుకు రావటానికి ప్రయత్నం చేశారు. అప్పటికే పూర్తిగా గృహాలు కాలిపోవటంతో బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రమాదంలో గృహాలు పూర్తిగా కాలిపోయాయి ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లక పోవటంతో ఊపిరి పీల్చుకున్నారు . బాధితులను ఆదుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. సొసైటీ అధ్యక్షులు బుర్లె హరిబాబు, అడ్డతీగల మండలం పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు సాకేటి రాజు, రాజవొమ్మంగి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం శెట్టి గంగాధర్, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు, అడ్డతీగల జనసేన నాయకులు పొడుగు సాయి , బండారు కృపమ్మ, బేలెం రాఘవ, పాలేటి అబ్రహం, కొసనం సురేష్, తెదేపా యువజన విభాగం ప్రతినిధి కంభం ప్రమోద్, కంటపురెడ్డి వీరబాబు, వేమగిరి అర్జున్, అడ్డతీగల యస్ఐ వినోద్, విఆర్ఓ పుడిగి జాన్ పద్మ రాజేశ్వరి అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకివీడులో తీవ్ర ఉద్రిక్తత... కైకలూరు వద్ద కరాటే కల్యాణి అరెస్ట్

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పట్టణంలో ఆదివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న ఒక కట్టడం వద్ద రామాలయం నిర్మించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోకి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన పలు హిందూ సంఘాల నేతలను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హిందూ, దళిత వర్గాల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టణంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పట్టణంలో 144 సెక్షన్ విధిస్తూ ఉన్నతాధికారులు నిషేధాజ్ఞలు జారీ చేశారు. ఎలాంటి ర్యాలీలకు, సభలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోకి ప్రవేశించే మార్గంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. బయటి వ్యక్తులు పట్టణంలోకి ప్రవేశించి అల్లర్లు సృష్టించకుండా ఆర్టీసీ బస్సులను కూడా ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, రామాలయ నిర్మాణానికి మద్దతుగా ఆకివీడు వెళ్తున్న సినీ నటి కరాటే కల్యాణిని ఏలూరు జిల్లా కైకలూరు వద్ద పోలీసులు అడ్డుకుని, ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల చర్యను ఆమె ఖండించారు. తాను ఎప్పటికైనా ఆకివీడు వచ్చి తీరతానని మద్దతుదారులకు వీడియో సందేశం పంపారు. గత వారం శ్రీరామనవమి సందర్భంగా ఆకివీడులోని పెదపేట ప్రాంతంలో ఉన్న ఆలయంలోని రాముడి విగ్రహానికి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు దండ వేయడం ఉద్రిక్తతకు దారితీసింది.

# రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయం





## కిడాంబి బద్రి నారాయణస్వామి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 5 నంది పత్రిక** రోటరీ క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అహోబిలం మఠం మేనేజర్ కిడాంబి బద్రి నారాయణస్వామి అన్నారు ఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోలే పల్లె సత్యనారాయణ బైసాని రవి ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది అనంతరం శ్రీ అహోబిలం మఠం మేనేజర్ కిడాంబి బద్రి నారాయణస్వామిని రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి మఠం మేనేజర్ ప్రముఖులు కిడాంబి బద్రి నారాయణ స్వామి, సామాజిక సేవ తదితర అంశాలపై కెనడి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది అందులో భాగంగా సన్మాన గ్రహీత బద్రి నారాయణస్వామిని అధ్యక్ష కార్యదర్శులు రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు శంకర్ రెడ్డి పాపిరెడ్డి బ్యాంకు బాలిరెడ్డి, టీఎంసీ వేణుగోపాల్ న్యాయవాది సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి బద్రి శెట్టి సత్యనారాయణ, శబరీష్ సత్యం, వై సురేష్ కుమార్ చంద్ర సేన మా టీవీ ప్రసాద్ కలసి ప్రత్యేకంగా ఆహ్వానించి క్లబ్బు ఆధ్వర్యంలో శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అహోబిలం మఠం అతిథి గృహం మేనేజర్ బద్రి నారాయణస్వామి గురించి ఆయన చేసిన సేవ కార్యక్రమాలు గురించి తెలుసుకొనికెనడీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం మంచి పరిణామము ఇలాగే మరిన్నిసేవా కార్యక్రమంలోవారు ముందుండాలని రోటరీ క్లబ్ తరపున ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బద్రి నారాయణస్వామి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన రోటరీ క్లబ్ సేవలు అసమానమని అలాగే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అన్ని విభాగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తుందని రోటరీ క్లబ్ అంటేనే సేవా రోటరీ క్లబ్ ఇలాగే ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు తనకు గౌరవ డాక్టరేట్ మీ అందరి అభిమానులతో అహోబిలం తదితర ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమంలో చేశామన్నారు. గుర్తించి తనకి డాక్టర్ ఇవ్వడం శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు అని ఆయన పేర్కొన్నారు. తనను సన్మానించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.




## పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



**చౌడేపల్లి ఏప్రిల్ 05** మండలంలోని కాగతి గ్రామపంచాయతీ, మర్రిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1992-93 సంవత్సరం చదువున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సదర్భంగా వారు తమ చిన్ననాటి చిలిపి చేష్టలు గర్తుకు తెచ్చుకున్నారు. అప్పటి ఉపాద్యాయులను కూడా ఆహ్వానించారు. ప్రస్తుతం వివిధ రంగాలలో స్థిరపడిన వారు అందరూ, గృహిణిలు కూడా ఆనాటి పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.ఒకరినొకరు చూసుకుంటూ కన్నీటి పర్వం అయ్యారు.అంతే కాకుండా ఇలా ఆత్మీయ సమావేశం ఎర్పాటు చేయడం వలన అందరం కలుసుకోవచ్చునని అన్నారు. అంతే కాకుండా అందరు కలసి భోజనం చేశారు. ఈ మధుర స్మృతులను ఇలాగే పంచుకోవాలని, ప్రతియేడు కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

## అగ్ని మాపక భద్రత, నివారణ చర్యలపై అవగాహన సమావేశం ఏర్పాటు

### వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలి : కలెక్టర్ హరి చందన దాసరి

**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 :-** జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యములో అగ్ని మాపక భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు కానున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన సమావేశంలో అగ్ని ప్రమాదాలు సంభవించిన నప్పుడు తీసికోవల్సిన సురక్షిత చర్యల పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం 7వ తేదీన సాయంత్రం 4.00 గంటలకు బంజారాహిల్స్ లోని జగ్జీవన్ రామ్ భవన్ నందు జిల్లా పరిధిలోని వైద్యశాలలు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణములు, హోటల్స్, గిడ్డంగులు అలాగే వసతి గృహములు, మొదలగు సంస్థల నిర్వాహకులు, అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

## దూలపల్లి లో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



**కొంపల్లి ఏప్రిల్ 05** దూలపల్లి డివిజన్ పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. పలువురు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ జమ్మి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు గడ్డం ప్రసన్నకుమార్, దప్పు నరేందర్, మాజీ కౌన్సిలర్ దప్పు కిరణ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దప్పు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకల్లో పాల్గొన్న బైరి ప్రశాంత్ గౌడ్



**కొంపల్లి ఏప్రిల్ 05 :-** దూలపల్లి అయ్యప్ప కాలనీ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, అంబేద్కర్ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, మాజీ ప్యాక్టె రెక్టర్ దప్పు నరేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శనలు



**మాదాపూర్ ఏప్రిల్ 05 -** మాదాపూర్ లోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాత్విక స్కూల్ అఫ్ భరతనాట్యం, కర్నాటిక్ మ్యూజిక్ స్కూల్ గురువులు, డైరెక్టర్ కమలా నేమాని, డైరెక్టర్ భరతనాట్య గురువులు డాక్టర్ సత్య నేమాని శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ ప్రదర్శనలో పుష్పాంజలి, గణపతే గణపతే, శ్యామలే మీనాక్షి, గణేశా కౌతం, ముద్దుగారే యశోద, వందే మాతరం, రారవెను, అచ్యుతం కేశవం, మారుతీ భజన, గరుడ గమన అంశాలను కళాకారులూ యాషిత, శ్రావణి, శ్రీచరణ, సాయి సూర్య మేధా, పూర్వి, జీవిక, మోక్షిత, అంజలి, అంవేదిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ స్మిత మాధవ్, సైంటిఫిక్ ఆఫీసర్ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



## దూలపల్లి లో బాలుడు మృతి



**కొంపల్లి ఏప్రిల్ 05 -** దూలపల్లి పరిధిలోని ఫారెస్ట్ అకాడమీలో విషాదం నెలకొంది. స్థానిక వివరాల సమాచారం మేరకు కీర్తన వనంలో ముగ్గురు బాలులు ఆడుకుంటుండగా, ఒక బాలుడు చిన్న నీటి కుంటలో మునిగాడు. 108 సాయంతో సీఎంఆర్ హాస్పిటల్ కి తరలించగా డాక్టర్లు చనిపోయినట్లు ధ్రువీకరించారు. మృతుడు దూలపల్లికి చెందిన నాగేష్ 13 ఏళ్లుగా గుర్తించారు. సన్ అఫ్ లెట్ సాంబ రావు, జీడిమెట్ల లోని అపురూప కాలనీ శాంతినికేతన్ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్నాడు.

## అస్బెస్టాస్ కాలనీలో ఘనంగా ఈస్టర్ వేడుకలు




అస్బెస్టాస్ కాలనీలోని సెయింట్ పాల్స్ యునైటెడ్ చర్చిలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రేవ్. సల్లా జయరాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, యేసు క్రీస్తు పునరుత్థానం సందేశాన్ని భక్తులకు తెలియజేశారు. ప్రేమ, శాంతి, విశ్వాసం, మానవతా విలువలను పాటించాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, ఆరాధన కార్యక్రమాలతో చర్చి ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈస్టర్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు డేవిడ్ రాజు, జగదీష్ బాబు, జోసెఫ్, రాజేష్, సమాధానరావు, రమేష్ పై, సురేందర్, శాంసన్, శరత్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా జగ్జీవన్ రావ్ కు నివాళులర్పించిన దుడ్డు రాహుల్



**దుండిగల్ ఏప్రిల్ 05**బహదూర పల్లి 294 డివిజన్ పరిధిలోని భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి వర్యులు డాక్టర్ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిషన్ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం. వరంగల్ ఎంపీ కడియం కావ్య.

హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంట్‌లో దళితుల సమస్యలపై నిరంతరం గళమెత్తి, సుమారు 34 ఏళ్లపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన 202526 వార్షిక ఎస్సీ ప్రణాళికను ఆవిష్కరించారు.ఎంపీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. హనుమకొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ చేయడం సంతోషకరమని, వచ్చే ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతిని మరింత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థుల మధ్య ఉన్న అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితులను పరిశీలించి మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.

## డాక్టర్ జగ్జీవన్ రావు కి నివాళులర్పించిన డిప్యూటీ కమిషనర్

**కొంపల్లి ఏప్రిల్ 05 -** దూలపల్లి పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డిప్యూటీ కమిషనర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, వారు అనేక పదవులు అనుభవించినప్పటికీ సాధారణ ప్రజల ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బీసీ కులాల అభివృద్ధికి కొరకు పాటుపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దప్పు కిరణ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం ప్రసన్నకుమార్, దప్పు నరేందర్, రుషి, సుధాకర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**కొంపల్లి ఏప్రిల్ 05 -** కొంపల్లి డివిజన్ పరిధిలోని ఉమామహేశ్వర్ కాలనీలో ఏ ఆర్ కె,అవని హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 150 మంది వరకు హాజరైనట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో.7న అమ్మవారికి కుంభోత్సవం





**శ్రీశైలం** లోక కల్యాణం కోసం శ్రీ భ్రమరాంబాదేవి వారికి వారికి ఈ నెల 7న ( మంగళవారం రోజున) కుంభోత్సవం జరుగనున్నది. ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో అమ్మవారికి సాత్త్వికబలిని సమర్పించేందుకు ఈ ఉత్సవం నిర్వహించబడుతోంది. ఈ ఉత్సవంలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నపురాశి మొదలైనవి అమ్మవారికి సాత్త్వికబలిగా సమర్పించబడుతాయి.

**ప్రాత:కాలపూజలు :** ఈ కుంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం గం. 5.00లకు ప్రాత:కాలపూజల అనంతరం శ్రీ అమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణపూజ, త్రిశతి, ఖడ్గమాల, అష్టోత్తర శతనామ కుంకుమపూజలను, జపపారాయణలను నిర్వహిస్తారు. ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్నీ ఎప్పటివలనే ఏకాంతంగానే జరిపించబడుతాయి.

**కొబ్బరికాయలు గుమ్మడికాయల సమర్పణ :** ఈ పూజాదికాల తరువాత ఉదయం గం. 7.30లకు శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కొబ్బరికాయలు, నిమ్మకాయలు, గుమ్మడికాయలు మొదటి విడత సాత్త్వికబలిగా సమర్పించబడుతాయి.

**కోటమ్మవారి పూజలు :** ఉదయం గం. 9.30లకు హరిహరరాయగోపురద్వారం వద్ద గల మహిషాసురుమర్ధినిఅమ్మవారికి (కోటమ్మవారికి) ప్రత్యేకపూజాదికాలను జరిపించి సాత్త్వికబలిగానే కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతుంది.

**శ్రీ స్వామివారికి అన్నాభిషేకం :** ఈ ఉత్సవాలలో భాగంగానే సాయంకాలం శ్రీ మల్లికార్జునస్వామివారికి ప్రదోషకాలపూజల అనంతరం గం. 5.30లకు అన్నాభిషేకం జరిపించబడుతుంది. అనంతరం శ్రీస్వామివారి ఆలయద్వారాలు మూసివేయబడుతాయి.

**కుంభహారతి :** స్వామివార్ల పూజల అనంతరం అమ్మవారికి ఎదురుగా ప్రదక్షిణ మండపములో అన్నాన్ని కుంభరాశిగా వేయబడుతుంది. అదేవిధంగా సింహ మండపం వద్ద కూడా భక్తులు అమ్మవారికి కుంభరాశిని సమర్పిస్తారు. సాయంత్రం గం. 6.15ల నుంచి సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీవేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధానఘట్టం ప్రారంభమవుతుంది. ఈ కుంభహారతి సమయములోనే అధిక పరిమాణంలో పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించబడుతాయి. ఈ పసుపు,కుంకుమల సమర్పణకే "శాంతి ప్రక్రియ" అని పేరు. ఈ సందర్భముగా కూడా రెండవ విడత సాత్వికబలిగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడుతాయి. కుంభహారతి సమర్పణ తరువాత రాత్రి గం. 7.00ల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుంది.

**మహానివేదన** ఈ ఉత్సవం సందర్భంగా అమ్మవారికి పలురకాల వంటకాలతో మహానివేదనగా సమర్పించబడుతుంది.

**జంతుబలి నిషేధం :** దేవదాయ చట్టముననుసరించి క్షేత్ర పరిధిలో జంతు మరియు పక్షి బలులు పూర్తిగా నిషేధించబడ్డాయి. కాబట్టి జంతుబలుల నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయబడుతోంది. ఈ చట్టం ప్రకారం జంతుబలులు నిర్వహించడమే కాకుండా జంతుబలులకు ప్రత్యక్షంగా కానీ మరియు పరోక్షంగా కానీ సహకరించడం కూడా నేరంగా పరిగణించడం జరుగుతుంది. జంతు/పక్షి బలి నిషేధాన్ని గురించి భక్తులలో అవగాహన కల్పించేందుకు ఇప్పటికే ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా (మైకుద్వారా) జంతుబలి నిషేధాన్ని గురించి విస్తృత ప్రచారం చేయడం జరుగుతోంది. క్షేత్రపరిధిలో జంతుబలి నిషేధం గురించి అవగాహక కల్పించేందుకు పలుచోట్ల బోర్డులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.



**సిబ్బందికి ప్రత్యేక విధులు :** జంతు / పక్షి బలుల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు దేవస్థాన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.

ఆలయమాడవీధులు, అంకాళమ్మ ఆలయం, బయలువీరభద్రస్వామి ఆలయం, క్షేత్రపరిధిలోని మహిషాసురమర్థిని అమ్మవారు, సుంకులమ్మ అమ్మవారు, అమ్మవారి విగ్రహాలు నెలకొల్పబడిన ప్రదేశాలు మొదలైనచోట్ల సిబ్బంది ప్రత్యేక విధులను నిర్వహిస్తారు. స్థానిక రెవిన్యూ మరియు పోలీస్‌శాఖల సహకారముతో జంతు / పక్షి బలుల నిషేధానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోబడ్డాయి. అదే విధంగా ఉత్సవ నిర్వహణకు కూడా సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. కుంభోత్సవం రోజున కల్యాణోత్సవం నిలుపుదల

ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఎప్పటి వలనే కుంభోత్సవం రోజున శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం, ఏకాంత సేవ నిలుపుదల చేయబడ్డాయి. అదేవిధంగా కుంభోత్సవం రోజున అమ్మవారి ఆలయంలోని అన్ని ఆర్జితసేవలు కూడా నిలుపుదల చేయబడుతాయి.





## స్పోర్ట్స్ హాకథాన్‌లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఘన విజయం.




**హైదరాబాద్, ఏప్రిల్ 05** గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'స్పోర్ట్స్ హాకథాన్'లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబర్చి పలు పతకాలను కైవసం చేసుకున్నారు. సుమారు 20కి పైగా క్రీడా విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో మ్యాచ్ పాయింట్ అకాడమీకి చెందిన యువ షట్లర్లు తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. అండర్-9 విభాగం సాన్వి చేలూరి అసాధారణ ప్రతిభను చాటి అండర్-9 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో టైటిళ్లను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. అండర్-13 బాలుర విభాగం శ్రీ లిఖిత్, అద్వైత్ సంబరి జోడి అద్భుతమైన సమన్వయంతో ఆడి ఫైనల్స్‌కు చేరుకుని, రన్నరప్ (వెండి పతకం) స్థానాన్ని దక్కించుకున్నారు.అండర్-15 బాలికల విభాగం : ఈ టోర్నీలో సాన్వి లట్టాల ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. సెమీఫైనల్‌లో ఒడిశా క్రీడాకారిణి అర్పిసా పండాపై 15-07తో విజయం సాధించిన సాన్వి, ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో సాయి గచ్చిబౌలికి చెందిన టాప్ ర్యాంకర్ తనిష్ట శ్రీనివాస్‌పై 15-11 స్కోరుతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారుల విజయంపై అకాడమీ హెడ్ కోచ్, జాతీయ స్థాయి క్రీడాకారుడు వేణు ముప్పాల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ అకాడమీ శిక్షణ నాణ్యతకు ఈ విజయాలే నిదర్శనం అన్నారు. యువ క్రీడాకారులను ఛాంపియన్‌లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. క్రీడాకారుల్లో క్రమశిక్షణ, నైపుణ్యాన్ని పెంచేందుకు తము నిరంతరం కృషి చేస్తాం," అని తెలిపారు. వేసవి సెలవులను పురస్కరించుకుని మ్యాచ్ పాయింట్ అకాడమీ ఏప్రిల్ 5 నుండి జూన్ 5 వరకు ప్రత్యేక 'సమ్మర్ కోచింగ్ క్యాంప్'ను నిర్వహిస్తోందన్నారు. ప్రొఫెషనల్ శిక్షణ పొందాలనుకునే ఆసక్తిగల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పదవుల కోసం పార్టీలు మారే మనిషిని కాదు నేను. ఎంపీ ఈటల రాజేందర్.

**హైదరాబాద్, ఏప్రిల్, 05** నన్ను కెసిఆర్ బి ఆర్ ఎస్ నుండి పంపించి 5 ఏళ్లు అవుతుంది బీజేపీలో చేరానుమేము పార్టీ మారుతున్నామనీ కొంతమంది పోస్టర్ లు వేస్తున్నారుపార్టీలు మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదుపార్టీలు మారకూడదు నేనే సందేశం కూడా ఇచ్చానునా గురుంచి తెలంగాణ సమాజం కి తెలుసు.అప్రమత్తంగా ఉండాలని కోరుతున్న25 ఏళ్లు ఉన్నా కాబట్టి అత్యధికంగా పరిచయం ఉన్నవారు, అభిమానించే వారు దీ=హా లో ఉన్నారు.ఈటలను పొగుట్టుకుని కేసీఆర్ తప్పు చేశారని ప్రజలు అంటున్నారు.పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందిమళ్ళీ వీళ్లందరూ కెసిఆర్ తో కలుస్తారు అని చర్చ జరుగుతుంది.ఇలాంటి పిచ్చివి చేయుద్దను చెబుతున్ననన్ను బర్తరఫ్ చేయడమే కాకుండా నన్ను ఇబ్బందులు గురిచేశారుఆయన చేయని పనిలేదుకోళ్ళ ఫార్మ్ లు కూల్చారు. భూములు గుంజు కున్నారునేను లీగల్ లుగా కొనుక్కున్నవి చెరబట్టారునేను సీఎం కు లేఖ రాస్తాసందర్భం వస్తె ఈటెల రాజేందర్ ఏంటో తెలుస్తుందిఈ ప్రభుత్వం మీద కూడా తీవ్ర వ్యతిరేకత ఉందిమీడియా ను మేనేజ్ చేస్తున్నారుఈ ప్రభుత్వం బుకాయిస్తు, దాబాయిస్తుంది6 మంది ఎంపిలము ఉన్నాం.. మా ఎమ్మెల్యేలము కలిసి కార్యక్రమాలు చేయబోతున్నాం..మొదటి ప్రోగ్రాం చలో బాలాజీ నగర్ చేపట్టాలని అనుకున్నాం+నవీజ పరిధిలో జరిగే ఎన్నికల్లో సర్వే లు చేస్తున్నాం... గెలుస్తాంఅన్ని పార్టీల్లో సమస్యలు ఉంటాయి.వైవిధ్యం, పోటీ ఉంటుంది.అధికారం కోసం ఆధిపత్యం కోసం ఇతర పార్టీ ల నుండి వస్తారు అంటారునన్ను వైఎస్ రాజశేఖర్ పార్టీ లో రావాలని కోరారు కోరుకున్న మంత్రిపదవి ఇస్తా అన్నారు. కానీ కమిట్మెంట్ తో ఉద్యమంలో ఉన్నా.మనందరి ఎజెండా కెసిఆర్ ను ఓడగొట్టాలని కాబట్టి రాజగోపాల్ రెడ్డి, తుమ్మల, జూపల్లి, వివేక్ లాంటి వాళ్లు కాంగ్రెస్ కి పోదాం అన్నారు. పోయి ఉంటే నేను మంత్రి నో... డిప్యూటీ సిఎం నో... అయ్యే వాడిని.నేను పదవుల కోసం పాకులాడను.చిల్లర మాటలు మాట్లాడతూ ఉన్నారుప్రజల్ని, ధర్మాన్ని నమ్ముకున్నానుసోషల్ మీడియాను నమ్ముకోలేదునా పార్లమెంట్ పరిధిలో నాకున్న అవగాహన వేరే వారికి ఉండదు కదా డివిజన్ ప్రసిడెంట్ ఎవరు ఉండాలో నాకు తెలియదాహుజూరాబాద్ మీ పరిధి కాదు అన్నారు. ఎన్నికలప్పుడు అటు పోలేదు. హుజురాబాద్× లో నేను ఉన్నప్పుడు మున్సిపల్ ఛైర్మన్,గ్రాజ ఓడిపోలేదుఈ సారి ఆ పార్లమెంట్ పరిధిలో జోక్యం చేసుకోవద్దు అన్నారు చేసుకోలేదు+ష్ట్రఎషె పరిధిలో గెలిచే వారికి టికెట్ లు... నా వాడు కాదు అని టికెట్ ఇవ్వడం ఉండదుపార్టీ గెలవాలని , ఎక్కువ సీట్లు రావాలని కోరుకుంటాంనా పార్టీ ఏమీ ఆలొచిస్తుంది అదే నేను కూడా ఆలోచిస్తా మా పార్లమెంట్ సమస్యల పై, జూ= నిధుల పై మేము కూడా ప్రధాని కి లేఖ రాశాముఅబద్ధాల పునాదుల మీదనే రేవంత్ రెడ్డి గెలిచారుఅబద్ధాల పునాదుల మీదనే అయన పాలన కొనసాగిస్తున్నారునియోజక వర్గాల పునర్విభజన తో దక్షిణాదికి అన్యాయం జరగదు అని ప్రధాని మోడీ కూడా చెప్పారు.హుజూరాబాద్ దంపింగ్ యార్డ్ పై అక్కడి ప్రజలు పిలిస్తే వెళ్లి నాయకత్వం వహిస్తా గత ప్రభుత్వం లో దోచుకున్నది అంతా కక్కిస్తా అని అప్పుడు రేవంత్ రెడ్డి అన్నారుఎందుకు కక్కించడం లేదు.సిఎం భక్వాస్ మాటలు మాట్లాడుతున్నారు.భూములు అన్యక్రంతమవుతున్నా పట్టించుకోవడం లేదు. కోర్ట్ లను కూడా మేనేజ్ చేసే స్థాయి వచ్చిందని ఈ సందర్భంగా మీడియాకు ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.



## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం. ఉత్సవ కమిటీ ఛైర్మన్.

దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధాని గా దేశానికి 30 ఏళ్లు సేవలందించిన జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడిపల్లి సత్యం మాట్లాడారు. మహనీయుల మాదిరి మనం కూడా ఉన్నతంగా ఆలోచించి గొప్ప పనులు చేయాలని సూచించారు. ఇండో పాక్ యుద్ధ సమయంలో దేశాన్ని కరువు నుంచి కాపాడిన మహనీయుడని జగ్జీవన్ రాము ను కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన లోనూ జగ్జీవన్ రామ్ కుమార్తె అప్పటి లోక్ సభ స్పీకర్ కీలక పాత్ర పోషించి బిల్లు పాస్ చేయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. దళితులకు ఇందిరమ్మ ఇల్లు, అసైన్డ్ భూములు ఇచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణ జరిగిందని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించడంతో నేడు అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.

# తెలంగాణ లో డ్రైవింగ్ లైసెన్స్ కు కొత్త నిబంధనలు.

**హైదరాబాద్,ఏప్రిల్, 05** రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ, ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్‌ను రూపొందించారు. బాధ్య తాయుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రీంకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్‌లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తిచేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబం ధనలు, సురక్షిత డ్రైవింగ్ పద్ద తులు, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్దతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్థమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు, అద్దాల వినియోగాన్ని కూడా తెలి యజేస్తారు. అంతేకాదు, ఓవర్‌టేకింగ్ చేసే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు. రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబ ర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్‌ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్ఎల్ఆర్ కోసం అప్లై చేసుకుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముం దుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి.



అయితే, ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నా రు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా, ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోంది.

## సామజిక న్యాయం కోసం పోరాడిన నాయకులు బాబు జగ్జీవన్ రామ్. కేంద్ర సహాయ మంత్రి.

భారత రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు, దళిత జాతి రత్నం బాబూ జగ్జీవన్ రామ్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కేంద్రంలో 29 ఏళ్లపాటు మంత్రిగా కొనసాగిన బాబూ జగ్జీవన్ రామ్ దేశ సేవే పరమ ధర్మంగా భావించి ఆచరించి చూపారని తెలిపారు.

బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు ఉదయం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా వద్దనున్న ఆయన విగ్రహానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

"చిన్నప్పటి నుండి కుల వివక్షను ఎదుర్కొని పోరాడిన నాయకుడు జగ్జీవన్ రాం. అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని చివరిదాకా అంకితం చేసిన నాయకుడు. 1.కష్టాలను జయించి ఎదగాలి. 2.సమాజంలోని బలహీన వర్గాల కోసం నిలబడాలి. 3.దేశ సేవే మన పరమ ధర్మం అనే మూడు నినాదాలను పుణికి పుచ్చుకుని జీవితాంతం వాటి కోసం పాటుపడిన నాయకుడు జగ్జీవన్ రామ్" అని పేర్కొన్నారు.

స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో 29 ఏళ్లపాటు మంత్రిగా సేవలందించారని గుర్తు చేసుకున్నారు.

దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ గాంధీ వెన్నంటి నడిచిన జగ్జీవన్ రామ్ భారత రాజకీయ, సామాజిక రంగాల్లో అజాతశత్రువుగా నిలిచారని తెలిపారు. జగ్జీవన్‌రామ్ అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com